శుద్ధమైన నీటిని ప్రతి ఇంటికి అందేలా చూడాలి..



16లో.. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 9, అక్టోబర్ 2024

16 పేజీలు

# కల్తీ నూనెలపై కట్టడి ఏదీ.?





దసరా పండుగ పూట కల్తీ నూనెల అమ్మకాల దందాలో అధికారులకు వాటా ఉందా అంటున్న ప్రజలు...?

వరంగల్ జిల్లా కేంద్రంగా ములుగు జిల్లాలో కల్తీ నూనెల విక్రయాలకు సూత్రధారులు అధికారులేనా...?

బ్రాండెడ్ పేరిట డూప్లికేట్ కల్తీ నూనెల కంపెనీల జోరుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు సహకరిస్తున్నారా..?

హెూటళ్లు, రెస్టారెంట్లు, కిరాణా దుకాణాలలో అమ్ముతున్న కల్తీ నూనెలో పై పర్యవేక్షణ పట్టదా..?

కల్తీ వస్తువులతో మోసపోతున్న వినియోగదారులు ఆరోగ్యలపై అధికారులకు పట్టింపు లేదా..?

తూతు మంత్రపు తనిఖీలతో ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరు మారదా...?

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త :** ములుగు జిల్లాలో మారుమూల ప్రాంతాలు మొదలుకొని జిల్లా కేంద్రం వరకు కల్తీ నూనెలు దసరా పండగ పూట రాజ్యమేలుతున్నాయి. పండగ సందర్భంలో ప్రజలు వంట నూనెను ఎక్కువగా వినియోగిస్తారు. ఇదే అదనగా చేసుకొని జిల్లాలో కల్తీ నూనెల అమ్మకాలకు బీజం వేశారు. కొత్త రకం కంపెనీలు అంటూ ప్రజలకు అంట గడుతూ వారిని అనారోగ్యం గురయ్యే పరిస్థితులు కల్పిస్తున్నారు.కల్తీ నూనెలను గుర్తించి కట్టడి చేయాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికార యంత్రాంగం ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి వ్యాపారస్తులు విసిరేసిన కరెన్సీ కట్టలను లెక్కేసుకునే పనిలో ఉన్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినపడతున్నాయి.

2 లో..



2 లో..

# ప్రజల కన్నీటి గోస



2లో..

బీసీ మర్రిగూడెం పంచాయతీలో మంచినీటి కొరత తీర్చేది ఎవరు...?

మోటార్ రిపేర్ పేరుతో కాలయాపన ఇంకెన్నాళ్లు...?

ప్రజల నీటి గోస పంచాయతీ అధికారికి పట్టదా..?

**ములుగు జిల్లా క్రైం,(వెంకటాపురం) ప్రభాతవార్త:** గత ఐదు నెలల నుండి తీవ్ర మంచినీటి సమస్య టీసీ మర్రిగూడెం పంచాయతీ ప్రజలను వేదిస్తోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఎటువంటి ప్రయోజనం ఉండడం లేదని వారు వాపోతున్నారు. ఐదు నెలల నుండి మంచినీటి సమస్య తమను వేదిస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంపైన అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# నగరంలో అక్రమ నిర్మాణాలపై చర్యలేవీ?

మణికంఠకు నిబంధనలు వర్తించవా..?

రాజకీయంగా, బల్దియా పెద్దలకు సన్నిహితుడు

టిపిఓల ఆదేశాలు.. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

24వ డివిజన్ బట్టల బజార్ రోడ్డులో భవన నిర్మాణం పూర్తి

దర్గాగా టీఎస్ బిపాస్ నిబంధనల ఉల్లంఘన

అక్రమ నిర్మాణాలతో కిక్కిరిసిపోతున్న నగరం

అక్రమ కట్టడాలకు అనుమతులు ఎలా?

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** ప్రజలకు జవాబుదారీతనంగా ఉండవలసిన ప్రభుత్వ ఉద్యోగులు తాము కష్టపడి సంపాదించుకున్న ఆయా శాఖల్లో ఉద్యోగాలు పొందిన తర్వాత అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, ఉద్యానవనం, ప్రజా ఆరోగ్య విభాగాలు.. ఇందులో కీలక విభాగం టౌన్ ప్లానింగ్, ఈ విభాగం పట్టణం యొక్క దిశదశను మార్చి పట్టణాభివృద్ధిలో ప్రధాన భూమికను పోషిస్తుంది. అలాంటి విభాగంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది స్థానిక నాయకులతో కుమ్మక్కై అక్రమ కట్టడాలకు ఆజ్యం పోస్తున్నారు.



2 లో..

# కల్తీ నూనెల పై కట్టడి ఏది...?

మొదటిపేజీ తరువాయి

**జోరుగా కల్తీ వంట నూనెల అమ్మకాలు ఫుడ్ సేఫ్టీ అధికారులకు కనబడడం లేదా...?**

నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అనేది విధంగా ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరు ఉంది. నాసిరకం నూనెలతో ఆహార కల్తీ వల్ల చాలామంది అనారోగ్యాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా ఆరోగ్యంపై కల్తీ వంట నూనెల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. మనం వంటకాల్లో ఎక్కువగా ఉపయోగించేది నూనె. నూనె లేనిదే ఏ వంట చేయడం కుదరదు. అందుకే వంట నూనెల ధరలు ఎంత పెరిగినా సామాన్యుడు కిమ్మనకుండా నోరు మూసుకుని వాటిని కొనక తప్పదు. దీన్నే అదునుగా చేసుకొని ఈ మధ్యకాలంలో బ్రాండ్ల పేరిట కల్తీ నూనెలు మార్కెట్లో హడావిడి చేస్తున్నాయి. ప్రధానంగా విడి నూనె (లూజ్ ఆయిల్) నాణ్యత దేవుడెరుగు అన్నట్లు తయారైంది. జిల్లాలో కల్తీ నూనెల వ్యాపారం జోరుగా కొనసాగుతోంది. హైదరాబాద్, వరంగల్ జిల్లాల నుండి ములుగు జిల్లా కేంద్రంగా కల్తీ దందాకు తెర లేపి, బ్రాండెడ్ ల పేరిట నకిలీల జోరు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. అసలుదేదో.. నకిలీదేదో తెలియక వినియోగదారులు మోసపోతున్నారు. తక్కువ ధరకే దొరికే కొన్ని రకాల కల్తీ నూనెలు ప్రజలను అనారోగ్యం బారిన పడేస్తున్నాయి. వాటిని నియంత్రించాల్సిన అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. దాంతో జిల్లాలో కల్తీ నూనె వ్యాపారం మూడు క్యాన్లు, ఆరు పిపాలు అన్న చందంగా కొనసాగుతోంది.

**బ్రాండెడ్ పేరిట డూప్లికేట్ కల్తీ నూనెల కంపెనీలకు ఫుడ్ సేఫ్టీ అధికారులు సహకరిస్తున్నారా..?**

కాదేది కల్తీకి అనర్హం అన్నట్లుగా ములుగు జిల్లాలో కల్తీ నూనె వ్యాపారం జోరుగా కొనసాగుతోంది. వరంగల్ జిల్లా నుండి ఇక్కడికి కల్తీ నూనె సరఫరా అవుతున్నట్లు సమాచారం. వివిధ రాష్ట్రాల నుండి ఫామ్ ఆయిల్, సోయాబీన్, పల్లి నూనె, సన్ ఫ్లవర్ సంబంధించిన వివిధ రకాల నాసిరకం నూనెలను హై కేపాసిటి ట్యాంకర్ల ద్వారా హైదరాబాద్, వరంగల్ జిల్లాల ఉన్న పలు ఆయిల్ ఇండస్ట్రీస్ దిగుమతి చేస్తున్నట్లు సమాచారం. ఆ ప్రాంతాలలో ఉన్న పుల్లింగ్ మిల్లులో యంత్రాల ద్వారా కొన్ని గంటలపాటు పుల్లింగ్ చేస్తూ, రోజుకు వేల లీటర్ల వంట నూనెను కల్తీ చేస్తున్నట్లు తెలుస్తోంది అనంతరం వాటిని కొనుగోలు చేసిన పాత డబ్బాలలో అర లీటరు మొదలుకొని 15 లీటర్ల పీపాల వరకు నింపుతారు. అంతేకాకుండా వాటికి అనేక బ్రాండ్ల స్టిక్కర్లను అంటించి పల్లె నుంచి పట్నం వరకు సరఫరా చేస్తున్నారు. ఇంకా ఇలాగే చాల మంది వ్యాపారులు కల్తీ నూనె వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం. ఈ కల్తీ దందా అంతా ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆశీస్సులతోనే జరుగుతుందని తెలుస్తోంది. బ్రాండెడ్ పేరిట డూప్లికేట్ కల్తీ నూనెల కంపెనీలకు ఫుడ్ సేఫ్టీ అధికారులు సహకరిస్తున్నారనే ప్రశ్నలకు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికార యంత్రాంగం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

**బ్రాండ్ల పేరిట వినియోగదారుల ఆరోగ్యాన్ని చిదిమేస్తున్న వ్యాపారాలపై చర్యలేవి...?**

ఇక అక్రమార్కులు వారు తయారు చేసిన కల్తీ నూనెలను విక్రయించేందుకు సైతం సరికొత్త ఎత్తుగడలను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. అయితే మాములు నూనెలు అంటే వినియోగదారుల నుండి అంతగా స్పందన ఉండదని భావించి బ్రాండెడ్ పేర్లతో నూనెలను విక్రయించేందుకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో అచ్చం బ్రాండెడ్ పేర్లను పోలిన విధంగా పేర్లు పెట్టడం, వాటి కవర్లు సైతం మంచి బ్రాండెడ్ నూనెలను పోలిఉండేలా ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారు. ఇలా అర లీటరు ప్యాకెట్లు మొదలుకొని 15 లీటర్ల క్యాన్లవరకు తయారు చేస్తున్నారు. ఈ విధంగా తయారు చేసిన కల్తీ నూనెను జిల్లాలోని ములుగు, గోవిందరావుపేట, వెంకటాపురం, తాడువాయి, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండల కేంద్రాలలో ఉన్న డీలర్ల ద్వారా మారుమూల ప్రాంతాల్లో గిరిజన గూడెలకు

చారవేసి వ్యాపారం చేస్తున్నారు. జిల్లా నలుమూలల ఉన్న గ్రామీణ ప్రాంతాలలోని బజ్జి కొట్టు నుండి రెస్టారెంట్ల వరకు, చిన్న కిరాణ దుకాణం నుండి సూపర్ మార్కెట్ వరకు సరఫరా చేస్తున్నారు. అవి చూసిన వినియోగదారులు నిజంగానే ఇవి బ్రాండెడ్ నూనెలు అనే నమ్మకంతో కొనుగోలు చేయడం పరిపాటిగా మారింది. పండగల పూట కల్తీ నూనెతో చేసిన ఆహారాన్ని తిన్న ప్రజలు కాలేయం, ఊపిరితిత్తులు, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బ్రాండ్ల పేరిట వినియోగదారుల ఆరోగ్యాన్ని చిదిమేస్తున్న వ్యాపారాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని మేధావి వర్గం ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరుని ఎండగడుతోంది.

**తూతు మంత్రపు తనిఖీలతో ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరు మారదా...?**

కల్తీ నూనెల వ్యాపారం ప్రవాహంలా కొనసాగు తున్న ఫుడ్ సేఫ్టీ, టాస్క్ ఫోర్స్ అధికారుల కంట మాత్రం పడటం లేదంటే అధికారులు పర్యవేక్షణ లోపం, రాజకీయ నాయకుల అండతో కల్తీ నూనె వ్యాపారులు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా జిల్లాలో తయారయింది. అసలు ఈ మధ్యకాలంలో నిర్వహిస్తున్న తనిఖీలు ఉన్నతాధికారుల మెప్పు కోసమే అనే ఆరోపణలు ఉన్నాయి. నియంత్రించవలసిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది. జిల్లా నుంచి రాష్ట్రస్థాయి అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు ముడుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. అందుకే నామమాత్రపు తనిఖీలు, దాడులు నిర్వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని అక్రమ కల్తీ నూనె వ్యాపారంపై ఉక్కు పాదం మోపి, కల్తీ నూనె తయారికి పాల్పడ్డ వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. అలాగే కల్తీ నూనె విక్రయాలు జరుపుతున్న కిరాణం, సూపర్ మార్కెట్లను, కల్తీ నూనెను వినియోగిస్తున్న హెూటళ్ళు, రెస్టారెంట్లను సీజ్ చేసి, ప్రజారోగ్యాన్ని కాపాడాలని తూతు మంత్రపు తనిఖీలతో ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరు మారేలా చూడాలని పండగపూట ప్రజలు జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నారు.

# ప్రజల కన్నీటి గోస

మొదటిపేజీ తరువాయి

మోటార్ రిపేర్ ఉందంటూ కాలయాపన చేస్తున్నారని పంచాయతీ ప్రజలు మండిపడుతున్నారు. నేలారుపేట, అప్పాలవారి వీధులల్లో మంచినీటి సమస్య అధికంగా ఉన్నట్లు ప్రజలు తెలిపారు. మిషన్ భగీరథ అధికారుల జాడ లేదన్నారు. మంచినీటి సమస్యపైన ఊసే కరువైదందని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి బీసీ మర్రిగూడెం గ్రామ పంచాయతీ ప్రజల మంచినీటి సమస్య తీర్చాలని వేడుకుంటున్నారు.

**మోటార్ రిపేరు పేరుతో కాలయాపన ఇంకెన్నాళ్లు...?**

**-జననం బాలు, అప్పాలవారి వీధి**



గత నాలుగు నెలల నుండి బీసీ మర్రిగూడెం, నేలారుపేటలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. పలుమార్లు పంచాయతీ అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోతుంది. నిత్యం మోటార్ రిపేరు పేరుతో కాలయాపన చేస్తున్నారు. మంచి నీళ్ల లేక మా పంచాయతీ ప్రజలు గొంతు ఎండుతుంది. నీటి సమస్య పరిష్కరించడంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రత్యేక పంచాయతీ అధికారుల పాలనలో మాకు నీటి కష్టాలు తప్పడం లేదు. జిల్లా ఉన్నతాధికారులైనా మా బిసి మర్రిగూడెం మంచి నీటి సమస్య తీర్చాలని వేడుకుంటున్నాం.

**మా పంచాయతీలో గుక్కెడు నీళ్ల లేక ప్రజల గొంతెండుతుంది**

**చింతలూరి రుక్మిణి, నేలారుపేట**



నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మోటర్ రిపేరు ఉందని నీళ్ల ఇవ్వడం లేదు. మిషన్ భగీరథ నీళ్ల అనే మాట ఎన్నడో మర్చిపోయాం. మాకు ఆధారం మొత్తం మోటార్ నీళ్లే. పంచాయతీ అధికారులు నీళ్ల ఇవ్వడం లేదు. నీళ్ల లేక ఆ ఇంటికి ఈ ఇంటికి వెళ్తున్నాం. త్రాగడానికి గుక్కెడు నీళ్ల ఇవ్వలేని పంచాయతీ అధికారులు పంచాయతీ నీటి సమస్య తీర్చాలని జిల్లా కలెక్టర్‌ను వేడుకుంటున్నాం.

# నగరంలో అక్రమ నిర్మాణాలపై చర్యలేవీ?

మొదటిపేజీ తరువాయి

గ్రేటర్ వరంగల్‌లో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. మున్సిపల్ టిఎస్‌పిపాస్ నిబంధనలు తుంగలో తొక్కుతూ రాజకీయ నేతలు అండదండలు, కొంతమంది టిపిఓల ఆదేశాలతో అక్రమార్కులు పేకమేడల్లా భవంతులు నిర్మిస్తూ మున్సిపల్ అధికారులకే సవాల్ విసురుతున్నారు. టిఎస్‌బిపాస్ చట్టం ద్వారా అన్‌లైన్‌లో అనుమతి పొందుతున్న భవన యాజమానులు పరిస్థితి అంతా మా ఇష్టం అన్నట్టుగా ఉంది.

**అక్రమ కట్టడాలపై చర్యలేవీ?**

జిప్లస్ వన్ లేదా టు అనుమతులు పొందాక అనుమతులు మించి నాలుగు, ఐదు అంతస్తులు నిర్మిస్తున్నారు. నిత్యం రద్దీగా ఇరుకుగా ఉండే సందుల్లో ఏకంగా నాలుగు ఫ్లోరులు నిర్మిస్తున్నారు. పైగా రెసిడెన్సియల్ పర్మిషన్ పొంది కమర్షియల్ భవనాలు దర్జాగా నిర్మిస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఎలాంటి సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్ స్థలాలు, ఫైర్ సేఫ్టీలు లేకున్నా సంబంధిత శాఖాధికారులు మాత్రం వారికేం పట్టనట్టుగా వ్యవహరిస్తూ అటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని నగరవాసులు విమర్శిస్తున్నారు. అక్రమార్కులకు రాజకీయ పలుకుబడి మెండుగా ఉండడంతో చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వారి నుంచి తాయిలాలు పుచ్చుకుని చూసిచూడనట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రజల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని నగర ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**మచ్చుకు కొన్ని...**

వరంగల్ నగరంలోని 24వ డివిజన్ బట్టల మజార్‌లో మణికంఠ హోటల్ యాజమాని మున్సిపల్ నిబంధనలను తుంగలో తొక్కి అనుమతులకు మించి ఓ భారీ కమర్షియల్ భవనాన్ని నిర్మించాడు. ఎలాంటి సెట్‌బ్యాక్, పార్కింగ్ స్థలం లేకుండా నిర్మాణాన్ని గుట్టు చప్పుడు కాకుండా పూర్తి చేశారు. పైగా ఆ భవనానికి నివాస గృహం పేర అనుమతి పొంది వాణిజ్య భవనానికి

ఉపయోగపడే విధంగా నిర్మాణం చేసినట్టుగా తెలుస్తోంది. ఇతడు బల్దియా పెద్దలకు స్నేహబంధువు, బల్దియాతో పాటు రాజకీయ నేతల విందు వినోదాలకు ఆహార పదార్థాలను పెద్ద మొత్తంలో సప్లై క్యాటరింగ్ చేస్తుంటారు. అంతేకాకుండా ఇతడు స్థానిక కార్పొరేటర్‌కు అత్యంత సన్నిహితుడుగా పేరు ఉండడంతోనే గతంలో భవన నిర్మాణంపై అనేక ఫిర్యాదులు వెళ్లినా అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. గ్రేటర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో నిత్యం రద్దీగా, ఇరుకుగా ఉండే ఈ ప్రాంతంలోని ఈ అక్రమ కట్టడం మరీ టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఎందుకు కనిపించడం లేదో వారే సమాధానం చెప్పాలి. 27వ డివిజన్‌లోని పాత కూరగాయల మార్కెట్ రోడ్డు గోవిందరాజస్వామి గుట్టకు వెళ్లే దారిలో గతంలో నివాస గృహాలను నేలమట్టం చేసి పూర్తి నిబంధనలకు విరుద్ధంగా అత్యంత భారీ వాణిజ్య భవనాన్ని నిర్మించారు. దీనికి స్థానిక కార్పొరేటర్ టౌన్‌ప్లానింగ్ అధికారులు పూర్తి సహకరించారని స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.



28వ డివిజన్ పరిధిలోని బందిలిశెట్టి స్ట్రీట్‌లో ఓ ఇరుకైన సందులో జమత్కాన దగ్గర స్వీట్ షాపు యాజమాని ఎటువంటి సెట్‌బ్యాక్ లేకుండా నివాస గృహం పేర పర్మిషన్ పొంది మూడు అంతస్తుల భారీ భవనాన్ని నిబంధనలకు నీళ్ల వదిలి స్థానిక కార్పొరేటర్ టిపిఓ అండదండలతో వాణిజ్య భవనానికి ఉపయోగపడే విధంగా నిర్మాణం పూర్తి చేస్తున్నారు. అది టిపిఓ చూస్తారు గాని పట్టించుకోరు ఎందుకంటే అంతా అయిపోయిందని స్థానిక వినికిడి.

ఈ వీధికి ఎదురుగా ఉన్నటువంటి డాల్ఫిన్ గల్లీ అత్యంత ఇరుకైన వీధి, నిత్యం వందల మందితో రద్దీగా ఉంటుంది. గతంలో నివాస గృహాలుగా ఉన్నటువంటి సుమారు 4 నుంచి 5 ఇండ్లను కూలగొట్టి ఏకంగా పక్కా కమర్షియల్ హంగులతో భారీ వాణిజ్య భవంతులు నిర్మించారు. అంతేకాకుండా జెపిఎస్ రోడ్డుకు ఇరువైపులా ప్రస్తుతం ఎటువంటి ఫైర్‌సేఫ్టీతో పాటు మున్సిపల్ నిబంధనలు పాటించకుండా నెట్‌బ్యాగ్ లేకుండా వాణిజ్య భవనాలను నిర్మిస్తున్నారు.

ఇప్పటికైనా గ్రేటర్ మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణదారులపై చర్యలకు సిద్ధ పడతారో లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతారా లేక అధికారులకు తాయిలాలు ముట్టాయని వదిలేస్తారో వేచి చూడాల్సిందే.



# క్షేత్రస్థాయిలో రైతాంగ ఉద్యమాల బలోపేతంపై కార్యాచరణ

**-ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)

రైతాంతాన్ని రక్షించి దేశాన్ని కాపాడేందుకు రాజకీయాలకతీతంగా రైతులను,కూలీలను ఐక్యం చేసి రైతు వ్యతిరేక మనువాద పాలకుల విధానాలపై పోరాటం తీవ్రతరం చేయడానికి క్షేత్రస్థాయి కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.సంయుక్త కిసాన్ మోర్చా దక్షిణాది రాష్ట్రాల సంయుక్త నాయకత్వ సమావేశాలు రెండు రోజులపాటు



బెంగళూరులోని గాంధీభవన్‌లో జరిగాయి. ఈ సమావేశానికి తెలంగాణ ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రాలు రైతు సంఘాల రాష్ట్ర నాయకత్వాలు ప్రతినిధులుగా హాజరై రైతుల స్థితిగతులు పాలకుల విధానాలు రైతు ఉద్యమాలపై చర్చించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పాలకులు ఎన్నికల్లో లబ్ది పొందడానికి కొన్ని ఉచిత పథకాలు ప్రవేశపెట్టి, శ్రమకు తగిన ప్రతిఫలం కల్పించకుండా అధికార పబ్బం గడుపుకుంటున్నారని ఈ క్రమంలో ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని రైతులు పంటలు పండిస్తే పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించకుండా కనీస మద్దతు ధర అమలు చట్టం చేయకుండా పరోక్షంగా వ్యాపారులకు పెట్టుబడుదారులకు దళారుగా నిలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆయా రాష్ట్రాల రైతు సంఘాల ప్రతినిధులతో పాటు తెలంగాణ రాష్ట్ర నాయకులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, ఎన్ రెడ్డి హంసారెడ్డి, కుసుంబా బాబురావు, సింగతి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

చెన్నారావుపేట, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)

ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మండల మల్లయ్య అనే రైతు సమీపంలోని బతుకమ్మ మోరి వద్ద మొక్కజొన్న ధాన్యం ఆరబోసి తిరిగి సైకిల్‌పై ఇంటికి వెళుతున్నాడన్నారు. ఈ క్రమంలో చెన్నారావుపేట నుండి ద్విచక్ర వాహనం తోలుకుంటూ జల్లికి వెళ్తున్న ఇదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు సైకిల్‌ను ఢీకొట్టాడన్నారు. ఈ ప్రమాదంలో మల్లయ్య, తలకు బలమైన గాయాలు తగిలాయన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజిఎంకు తరలించారు. అనంతరం ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందన్నారు.

## పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో వైభవంగా దుర్గామాత పూజా కార్యక్రమం

నర్సంపేట, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)



నర్సంపేట నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమం6వ రోజు అత్యంత వైభవంగా జరిగింది. మంగళవారం మహాలక్ష్మి దేవి అవతారంలో పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ పోచమ్మతల్లి మహిళా ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే జరిపించగా అమ్మవారి విగ్రహ దాత కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం నియోజకవర్గం వార్డులోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డులోని అమ్మవారి భక్తులు నాగిశెట్టి ప్రణీత, తాళ్లపల్లి కళ్యాణి, మామిడాల యాదమ్మ, మామిడాల కవిత అదర్ సండే రమాదేవి కోలా పద్మ, వేముల సునీత, పాముసురి స్వరూప, వలుస శారద, బండి మాధవి, రావుల స్వరూప, రాళ్ళబండి సరోజన, సూత్రపు సరిత, బిట్ల రమ్యశ్రీ, కొలుపుల వసంత లలిత, లచమ్మ, ద్యాగల ప్రియాంక, మమిదాల సరోజన, ఇప్ప గణేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేటను విలీనం చేయొద్దు

**-ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన ఎంసిపిఐయు నాయకులు**

నర్సంపేట, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)



నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేట గ్రామాన్ని విలీనం చేసే ప్రక్రియను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని,ఎంసిపిఐయు నర్సంపేట మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం విలీనాన్ని వ్యతిరేకిస్తూ నర్సంపేట ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ మొత్తం గ్రామాల అస్తిత్వానికి ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని ఈ విలీన ప్రక్రియతో గ్రామాలకు ఒరిగేదేం లేదన్నారు. విలీన ప్రక్రియ జరిగినట్లయితే రియల్ ఎస్టేట్ దందా పెరిగి వ్యవసాయ రంగం నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య, ఎంసిపిఐయు జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్, ఏఐఎఫ్బీఎస్ డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు, మహిళా సంఘం సభ్యులు మార్త సుధ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అంగరంగా వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

నర్సంపేట, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)

నర్సంపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రంగ రంగా వైభవంగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవములు ఆలయ కమిటీ అధ్యక్షులు అంచురు కృష్ణమూర్తి, నాగమల్ల కృష్ణమూర్తి, పిన్నా రామనాథం ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం అమ్మవారు కాత్యాయని అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తుంది. భద్రకాళి దేవస్థాన వేద పండితులు శ్రీ యం రామకృష్ణ శర్మ శిష్య బృందంతో చండీ హోమము ఘనంగా చేయించారు. అనంతరం కొడకండ్ల నాగేశ్వరరావు, కుసుమ దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో శింగిరికొండ మాధవ శంకర్, మంగేటి గోవర్ధన్, వేముల రాజు, బ్రాహ్మణపల్లి సుమన్, గరెపెల్లి శ్రీనివాస్, బాదం విజయ్, మాదారపు చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నర్సంపేట ఎమ్మెల్యే ఉద్యమకారుల పక్షాన ఉన్నట్లా లేనట్లా

నల్లబెల్లి, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలంగాణ మలిదశ ఉద్యమకారుల పక్షాన ఉన్నాట్లా లేనట్లా అని తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక వేత్త, రచయిత బట్టు సాంబయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాంబయ్య మాట్లాడుతూ ఈ నెల 6వ తేదిన నర్సంపేట పట్టణంలోని తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో నాటి, నేటి తెలంగాణ ఉద్యమకారుడు అంబటి శ్రీను ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమం పేరుతో ఏర్పాటు చేసుకున్న జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ కొదండరామ్‌సార్ హాజరైనప్పటికి నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి ఈ సమావేశానికి హాజరు కాకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని ఉద్యమకారుల పక్షాన సూటి ప్రశ్న వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారులకు చేసింది ఏమి లేదని మార్పు కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉద్యమకారుల పట్ల సానుకూలంగా ఉందని తెలంగాణ ఉద్యమకారులు పట్టం కట్టినట్లు ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఇంకా అమలు చేయకపోవడంపై చట్ట సభల్లో ఉద్యమకారుల పక్షాన మాట్లాడాల్సిన ఎమ్మెల్యే దొంతి ఈ సమావేశానికి రాకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుందని ఈ సందర్భంలోనే నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి ఉద్యమకారుల పక్షాన ఉన్నట్లా లేనట్లా అనేది స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. ఇప్పటికైనా నర్సంపేట ఎమ్మెల్యే ఉద్యమకారుల పక్షాన ఉంటూ వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా చట్ట సభల్లో మాట్లాడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు, బొట్ల పవన్, పరికి నవీన్, కొయ్యాడ కుమారస్వామి, కొత్తగట్టు ప్రభాకర్, సామల దేవేందర్, ఓడెల రవి, గాదెం శ్రీనివాస్, బోయిని శ్రీనివాస్, పప్పు విజయ్‌కుమార్, వల్లకొండ రవి, బొట్ల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లాయిగూడెంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

చెన్నారావుపేట, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)

మండలంలోని ఎల్లయ్యగూడెం గ్రామంలో దుర్గామాతకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవిశరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారి పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మంచోజు సుజాత వెంకటేశ్వర్లు దంపతులు వారి కుటుంబ సభ్యులు మానసవీణ పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారు పూజారి సమక్షంలో అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెజ్జంకి ఝాన్సీ రాణి, బోనాల ప్రియాంక, మనోజ్ కుమార్, జైహిందు బిత్తిని శ్రీకాంత్, రాజేష్, అరుణ్ కుమార్, నల్ల రాకేష్, బొమ్మరబోయిన గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**-లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు**

నల్లబెల్లి, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)



దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గామాత భక్తులకు లక్ష్మీదేవిగా దర్శనం ఇచ్చింది. మండల కేంద్రంలోని వాగ్దేవి యోజన కళాసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలతో పాటు మండలంలోని నారక్కపేట, తదితర గ్రామాల్లో ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గామాత లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఆయా మండపాలలో పురోహితులు, వేదపండితులు అమ్మవారిని రోజుకో అవతారంతో అలంకరించి భక్తులతో ప్రత్యేక పూజలు, హోమాలు, యాగాలు, కుంకుమ పూజలు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాలు, ఉత్సవ కమిటీల సభ్యులు, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవ పనులను పరిశీలించిన ఎస్ఐ

నల్లబెల్లి, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)



దసరా ఉత్సవాల కోసం ఏర్పాటు చేస్తున్న ప్రాంగణాలను స్థానిక ఎస్ఐ ప్రశాంత్ బాబు మంగళవారం పరిశీలించారు. యువజన సంఘాల నాయకులతో ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన దసరా ఉత్సవాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు ఉత్సవాలు జరిగే ప్రాంగణాన్ని ఆయన ప్రత్యేకంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రాజకీయాలకు అతీతంగా స్నేహ సంబంధాలతో కూడిన వాతావరణంలో వైభవంగా జరుపుకోవాలని ఆయన మండల ప్రజలను కోరారు.

# ఐదు కోట్ల 41 లక్షలతో బీటీ రోడ్లకు శంకుస్థాపన

**-పాండవుల గుట్ట అభివృద్ధికి కృషి చేస్తా**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**

**సత్యనారాయణ రావు**



రేగొండ, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)

పాండవుల గుట్ట పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని జగ్గయ్యపేట నుండి బుగులోని జాతర వరకు రూ. కోటి 15 లక్షలు, తిరుమలగిరి నుండి బుగులోని గుట్ట వరకు రూ. 2 కోట్ల 5 లక్ష తో బీటీ రోడ్డు నిర్మించేందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టపైకి భక్తుల సౌకర్యార్థం రూ. రెండు కోట్ల రూపాయలతో మెట్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. బుద్దారం నుండి కొడవటంచవరకు రూ. 60 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మించేందుకు నిధులు మంజూరు చేసేందుకు ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. అధిక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని అన్నారు. ఇప్పటికే 400 కే గ్యాస్,ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు దుగ్యాల రాజేశ్వరరావు, పున్నం రవి, వల్లగురుగుల సుదర్శన్, గంగుల రమణారెడ్డి, నిమ్మల విజేందర్, మటికె సంతోష్, పాతపెల్లి సంతోష్, పట్టెమ్ శంకర్, కొలపాక సాంబయ్య, బొట్ల థామస్, పల్నాటి శీను, పొనుగంటి వీరబ్రహ్మం, లెంకలపల్లి రవి, గైకోటి రవి, ముప్పు శ్రీనివాస్, జంగేటి సుధాకర్, ఇన్చార్జి ఎంపీడీవో రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు కట్ల చంద్రారెడ్డి, మమత తదితరులు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## వాహనాల తనిఖీ చేసిన పోలీసులు

రేగొండ, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)



మండలంలోని భూపాలపల్లి పరకాల ప్రధాన రహదారి పై స్థానిక పిహెచ్‌సి వద్ద సెకండ్ ఎస్ ఈశ్వరయ్య వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహన చోదకులు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వాహనానికి సంబంధించిన పత్రాలు వారి వెంట ఉంచుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి అపరాధ రుసుము విధించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని వాహనదారులకు తెలిపారు. ఎస్ఐతో పాటు కానిస్టేబుల్స్, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, శ్రీధర్, కిరణ్ సింగ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల కళ్ళు మూసుకున్నాయా

**-బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణచందర్**

మహాముత్తారం, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)



మహాముత్తారం మండలంలో మారుమూల గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంటే, గ్రామాలలో బెల్ట్ షాపులు 10కి పైగా ఉన్నా అధికారులకు కళ్ళు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వైన్ షాప్ యాజమాన్యం వారే బహిరంగంగా బెల్ట్ షాప్ వాళ్ళకి విచ్చలవిడిగా ఎమ్మార్పీ ధరకు 20 రూపాయలు ఎక్కువగా తీసుకొని లక్షల రూపాయలు ఎక్కువగా తీసుకొని లక్షల రూపాయల మద్యం విక్రాయిస్తున్నా ఎక్సైజ్ అధికారులు నిద్రపోతున్నారా అని అన్నారు. అడవిలో కొంతమంది గుడుంబా పెట్టిన వారిని వెంటపడి, రెక్కి నిర్వహించి మరి వారిని చేదిస్తున్న ఎక్సైజ్ అధికారులు, గ్రామాలలో ప్రధాన రహదారుల మీద ఉన్న బెల్ట్ షాపులు కనిపించడం లేదా అన్నారు. అసలు ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారా..లేక వైన్స్ యాజమాన్యం తో సిండికేట్ అయి బెల్ట్ షాపులపై చర్యలు అనే ప్రక్రియను పూర్తిగా మర్చిపోయారా అన్నారు. ఎక్సైజ్ అధికారులకు ఫోన్ ద్వారా వైన్స్ నుండి ఆటోలా ద్వారా, బైక్‌ల ద్వారా నేరుగా విక్రాయిస్తున్నారు అని సమాచారం ఇచ్చి 24 గంటలు అయినా ఇప్పటి వరకు స్పందించకపోవడం దేనికి సంకేతం అని మహాముత్తారం బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణచందర్ అన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు కళ్ళు తెరిచి బెల్ట్ షాపులను నడిపిస్తున్న వైన్స్ షాపుపై మరియు బెల్ట్ షాప్‌లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేని యెడల కలెక్టర్‌కి ఎక్సైజ్ అధికారుల మీద ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ని కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు

రేగొండ, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని మర్యాదపూర్వకంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కరీంనగర్ లోని దుర్గా నవరాత్రుల సందర్భంగా భవాని మాల స్వీకరించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ని మహాశక్తి అమ్మవారి ఆలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట భవాని మాల స్వాములు పరకోండ మాజీ ఎంపీటీసీ మైస సుమలత బిక్షపతి, ఏకు రవికుమార్, కందుకూరి శ్రీధర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, ఆకుల రాజు, భూత్ అధ్యక్షులు నేరేళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పోలీసులు

రేగొండ, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)



ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నిరుపేద మహిళ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసి పోలీసులు మానవత్వం చాటుకున్నారు. మండల కేంద్రంలోని కొలెపాక సరోజినమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. ఆమె కుటుంబాన్ని మంగళవారం ఎస్సై సందీప్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసులు పరామర్శించారు. పోలీస్ స్టేషన్లో సిబ్బందితో మర్యాదపూర్వకంగా ఉంటూ ఇండ్లలో పని చేసేదని పోలీసులు తెలిపారు. కాగా ఆమె కుటుంబానికి అండగా ఉంటామని ఓదార్చారు. హెడ్ కానిస్టేబుల్ తాళ్లపల్లి లింగమూర్తి, కానిస్టేబుల్లు ప్రవీణ్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## సిపిఎం పార్టీ నూతన మండల కమిటీ ఎన్నిక

**-సిపిఎం పార్టీ నూతన మండల కార్యదర్శి**

**పోలం చిన్న రాజేందర్**

మహాముత్తారం, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)



మహాముత్తారం మండల కేంద్రంలోని పోలంపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం మహాముత్తారం మండల ద్వితీయ మహాసభలు జరిగినాయి. ఈ మహాసభలలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.మండల కార్యదర్శిగా పోలం చినన రాజేందర్ సోషల్ మీడియా బాధ్యులుగా మానేటి బాబు, కుంజాం బుధరామ్, మడకం భద్రయ్య, రాధార మల్లయ్య, సోడి ఉంగమ్మా, బొడ్డు సునీత, ఇప్పలపల్లి దేవేందర్, గొరిగ పద్మ, మాదవి మాదయ్య, కురుసం లక్ష్మయ్య, సకినాల మల్లేష్, పోడియం శ్రీను, గద్దం రమేష్ ఎన్నికైనారు. నూతన మండల కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ మాట్లాడుతూ...మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నటువంటి మహాసభ ప్రతినిధులకు కమిటీ ఎన్నికకు సహకరించిన పార్టీ జిల్లా కమిటీకి విప్లవ వందనాలు తెలియజేశారు. పార్టీ తనపై పెట్టిన బాధ్యతను నెరవేరుస్తానని అన్నారు. అదేవిధంగా మండలంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలపైన పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని వారు తెలియజేశారు.

# దోమలు రాకుండా మెస్ డోర్స్ ఏర్పాటు చేసుకోవాలి

**-సీజనల్ వ్యాధుల పట్ల**

**అప్రమత్తంగా ఉండాలి**

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ**

**డాక్టర్ మంతెన మౌనిక**



కాటారం, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)

దోమలు రాకుండా మెసన డోర్స్ ఏర్పాటు చేసుకోవాలని అదేవిధంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. మంగళవారం కాటారం మండలంలోని దస్తగిరిపల్లె గ్రామంలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక ఆదేశాల మేరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ప్రజలకు మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి గ్రామంలో డ్రైడే కూడా నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంతో మెలగాలని సూచించారు. ఇంటి చుట్టూ మన పరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టూ ఉన్న మురికి గుంటలలో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలకు కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలని, దోమ తెరలు వాడాలని, జెట్ బిల్లలు వాడాలని అన్నారు. ఇంటి కిటికీలకు జాలీలు వేసుకోవాలని, దర్వాజాలకు కూడా దోమలకు రాకుండా మెస్ డోర్స్ పెట్టుకోవాలని తెలిపారు. గ్రామాలలో డ్రైడే నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ ప్రియాంక, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్ఎం కె.రజిత, ఆశా కార్యకర్త సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

మొగుళ్ళపల్లి, అక్టోబర్ 8, (ప్రభాతవార్త)

ఈనెల 6,7,8 తేదీలలో నిజామాబాద్ జిల్లా కామారెడ్డి లో జరిగిన 69వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో వేములపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయిలో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో మూడో బహుమతి గెలుపొందారు. వేములపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి పాండవుల నాగరాజు, పాఠశాల పూర్వ విద్యార్థి వరంగల్ ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జూనియర్స్ జట్టు తరుపున పాల్గొని తెలంగాణ స్టేట్ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# హనుమకొండ కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ప్రభాతవార్త- సుబేదారి:



జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అత్యంత ఘనంగా జరిగాయి. కలెక్టరేట్ ప్రాంగణంలోని వివిధ డిపార్టెంట్లకు సంబంధించిన మహిళా ఉద్యోగినులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగినులు వారి పిల్లలు బతుకమ్మ మహిళల ఆటపాటల మధ్య అంత్య వైభవంగా ఘనంగా జరిగాయి. మహిళలు బతుకమ్మ పాటలకు చేసిన నృత్యాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిభింబించాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో మహిళల్ని శక్తి రూపంగా పూజించే గొప్ప సంస్కృతి మనదని, పువ్వులను దేవతలుగా పూజించే గొప్ప పండుగ ప్రపచంలో ఒక్క వతుకమ్మ పండుగ మాత్రమే అని పేర్కొన్నారు. అలాంటి గొప్ప పండుగ వేడుకల్లో మహిళా ఉద్యోగినులతో కలిసి పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అందరికి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతాంగ ఉద్యమం తీవ్రతరం చేయండి

**-ఏఐకేఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సుదమల్ల భాస్కర్**

ప్రభాతవార్త- బాలసముద్రం:




బెంగుళూరు గాంధీభవన్లో రెండు రోజుల పాటు నాయకత్వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్ర తెలంగాణ తమిళనాడు కేరళ పాండిచ్చేరి రాష్ట్రాల నుంచి 250 ప్రతినిధులు హాజరయ్యారు. ఆరు రాష్ట్రాల నాయకులు ఈ సందర్భంగా ఎక్యేయం భలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. జాతీయ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఎస్కేయం నిర్మాణాలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను, రైతాంగ డిమాండ్లు, ఇతర ఆహార పంటల సమస్యలు సూక్ష్మంగా అధ్యాయనం చేసి పోరాటాలు చేయాలన్నారు. అటవీ సంరక్షణ, నీటిపారుదల భూ నిర్వాసితుల సమస్యలు, కౌలు రైతుల సమస్యలపై ప్రత్యేక ఉద్యమాలు చేయాలన్నారు. ఈ పోరాటాల్లో కలిసి వచ్చే అన్ని శక్తులను, ముఖ్యంగా మహిళలన్ని ఆదివాసులను మైనార్టీ కలుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా కిసాన్ సంఘటన్(ఏఐకెఎస్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాన్యపు భుజేందర్, ఏఐకేఎస్ జాతీయ కమిటీ సభ్యుడు దొంతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్‌తో కలిసి బండ్ మొత్తం పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త- బాలసముద్రం:



వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 31వ డివిజన్ న్యూ శాయంపేట భద్రకాళి బండ్‌పై వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి పర్యటించారు. ఉదయం వేళ వాకర్స్‌తో కలిసి భద్రకాళి బండ్ ఆవరణం మొత్తం పరిశీలించారు. బొంది వాగు నాలా డ్రైవర్షన్ ప్రత్యామ్నాయ మార్గం చేయాలని తెలిపారు. నగర ప్రజలకు ఆహ్లాదకరమైనా వాతావరణం కల్పించేందుకు సిద్దంగా ఉన్నామని చెరువులు ఆక్రమణకు గురికాకుండా చూడాల్సిన అవసరం ప్రజలపై కూడా ఉన్నదని తెలిపారు. భద్రకాళి బండ్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని, భద్రకాళి చెరువు పరిసర ప్రాంతం ఆక్రమణకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భద్రకాళి చెరువులో గుర్రపు డెక్క తక్షణమే అధికారులు అప్రమత్తం కావాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ సమీపించిన వేళ భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు. వాకర్స్‌తో సరదాగా ముచ్చటించారు.అనంతరం 31వ డివిజన్ కనక దుర్గా కాలనీలోని కనకదుర్గ దేవాలయం అభివృద్ధిలో భాగంగా రోడ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ శివశంకర్, డివిజన్ అధ్యక్షులు సురేందర్, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ బస్టాండ్‌లో బతుకమ్మ సంబరాలు

ప్రభాతవార్త- బాలసముద్రం:




మంగళవారం సాయంత్రం ఆర్టీసి హనుమకొండ బస్టాండ్‌లో అత్యంత ఉత్సహాహభరితంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి. ఈ సంబరాలను ఉద్దేశించి రీజినల్ మేనేజర్ డి.విజయభాను మాట్లాడుతూ ప్రకృతిలో మమేకం అయ్యే పండుగ మన బతుకమ్మ పండుగ అని పూలతో భగవంతుడిని ప్రపంచమంతా పూజిస్తే ఆ పూలను పూజించే గొప్ప సంస్కృతి కేవలం మన తెలంగాణ ప్రాంతంలోనే ఉందని రీజినల్ మేనేజర్ డి.విజయభాను అన్నారు. తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయాలకు అద్దంపట్టే పండుగ మన బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ బతుకమ్మ సంబరాల్లో డిప్యూటి రీజినల్ మేనేజర్ కేశవరాజు భాను, కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు మహిళాలక్ష్మి అయినటువంటి ప్రతి ఒక్క ఆర్టీసి మహిళ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా బతుకమ్మ విజేతలకు బహుమతులు అందజేశారు. అత్యంత ఉత్సాహపూరితంగా జరిగిన ఈ బతుకమ్మ సంబరాలు రీజియన్‌లోని తొమ్మిది డిపోల మహిళా కండక్టర్లు పాల్గొని నృత్యాలు స్టెప్పులతో కోలాటాలతో డ్యాన్స్ చేసి బస్టాండ్‌లో ఉన్న ప్రయాణికులు అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ టూ డిపో మేనేజర్ జోష్ణ, వరంగల్ వన్ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, వరంగల్ 2 డిపో అసిస్టెంట్ మేనేజర్ వి.జ్యోత్స్న, హనుమకొండ బస్టాండ్ ఎన్ఎం నిర్మలతో పాటు వరంగల్ రీజియన్‌లోని 9 డిపోల నుండి వచ్చిన మహిళా కండక్టర్లు సూపర్వైజర్లు, ఆర్టీసి సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక పూజలు

శాయంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త

శాయంపేట మండల కేంద్రంలో ఎన్‌పిటి యూత్ ఆధ్వర్యంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత అమ్మవారు మహాలక్ష్మి రూపంలో భక్తులు దర్శనమించారు. ఆరవ దినం సందర్భంగా పండితులు క్రిష్టామచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఎస్పిటి యూత్ ఆహ్వానం మేరకు భూపాలపల్లి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గామాత దేవి ఆశిస్సులు నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదు నాగరాజు, మసుకుల రాజ్‌కుమార్, కూరాకుల క్రాంతి, ఉప్పు విష్ణు, శివ, నాగసాయి, విగ్నేష్, జగదీష్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






## గీత కార్మికులకు భద్రత కిటలను పంపిణి చేసిన మంత్రి కడియం కావ్య

ప్రభాతవార్త- సుబేదారి:



హనుమకొండ, వరంగల్ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల నియోజకవర్గ పరిధిలో శిక్షణ పొందిన గీత కార్మికులకు కాటమ్మయ్య రక్షా(భద్రతకిట్) పంపిణి చేసిన వరంగల్ ఎంపి కడియం కావ్య. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరిగౌడ్, అనంతరం యాదగిరిగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ (భద్రత కిట్) కిట్టులను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్‌గౌడ్, పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, బీసీ సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా డీడీ శ్రీరామ్‌రెడ్డి, కందాల శంకరయ్య, హనుమకొండ జిల్లా డీడీ శ్రీరామ్‌రెడ్డి, కందాల శంకరయ్య, హనుమకొండ జిల్లా ఎక్సైజ్ సూపరిగెంట్ మురళీధర్, పరకాల ఎక్సైజ్ సీఐ తాతజీ, కౌన్సిలర్ చిర్ర సదానందంగౌడ్, మాజీ కౌన్సిలర్ మేరుగు శ్రీశైలంగౌడ్, గీసుగొండ మాజీ ఎంపిపి వీరగోని రాజుకుమార్‌గౌడ్, మాజీ జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజుగౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మార్క కిరణ్‌గౌడ్, చిర్ర సారంగపాణిగౌడ్, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల వ్యవసాయ భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి ప్రయత్నిస్తున్న మోడి

**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్**

ప్రభాతవార్త- బాలసముద్రం:



కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు సిటీ గాంధీభవన్లో రెండు రోజుల పాటు జరుగుతున్న రైతుల జాతీయ స్థాయి సమావేశాలకు హాజరు అయిన సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ అక్టోబర్ 7, 8 తేదిలలో దక్షిణ భారతదేశ 5 రాష్ట్రాల నుండి బెంగుళూరులో ఎస్‌కేఎం ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశాల్లో పాల్గొని సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న రైతుల యొక్క వ్యవసాయ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్న మోడి ప్రభుత్వం కుట్రలను ఎప్పటికప్పుడు పసిగడుతూ దేశ రైతంగాన్ని చైతన్యం చేయడానికి భారతదేశ దక్షిణాది రాష్ట్రల నుండి ఆయా రాష్ట్రాలలో జిల్లాలో ఉన్న రైతు సంఘాలు గ్రామీణ స్థాయిలో రైతు దేశవ్యాప్తంగా సంఘటితంగా చేస్తూ వ్యవసాయ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. అదేవిధంగా రైతు పండించిన పంటలకు మద్దతుధర చట్టభద్రత చేయాలి. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను పూర్తిగా వెనక్కి తీసుకోవాలని అదేవిధంగా రైతులు సేధ్యం చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తూ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను వీరికి వర్తింప చేసే విధంగా ఉండాలని డిల్లీ రైతాంగ పోరాటంలో చనిపోయిన రైతు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇస్తూ వారి కుటంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని మోడి ప్రభుత్వం వ్యవసాయాన్ని నిర్వీర్యం చేయడానికి ఎరువులపై సబ్సిడీలను ఎత్తివేస్తూ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు దర కల్పించకుండా స్వామినాథన్ సిఫారసులను అమలు చేయకుండా చూస్తుంది అని అన్నారు. పూర్తి స్థాయిలో వ్యవసాయ రంగాన్ని దివాలా తీసే విధంగా మోడి ప్రభుత్వం ప్రయత్నాలకు పైన తెలిపిన అంశాలను అమలు చేయకపోవడం దీనికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమలో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు, క్రీడలకు పెద్దపీట

**యువత క్రీడత్స వాలలో ముందుండాలి**

**గెలుపోటములను సమానంగా తీసుకోవాలి**

**క్రీడలతో యువకులకు మానసికోల్లాసం**

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య**



**ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి విద్య, క్రీడల పట్ల ప్రత్యేక కార్యచరణతో ముందుకు పోతూ పెద్దపీట వేస్తున్నాడని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంత్రి సీతక్క కుమారుడు దనసరి సూర్య అన్నారు. ములుగు మండలం వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో యూత్ కాంగ్రెస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో సద్దుల బ్రతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ములుగు, వెంకటాపూర్ మండలాల కబడ్డీ క్రీడోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను సూర్య ప్రారంభించారు. మొదట జూనియర్స్ కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని, మొదటి కూతకు వెళ్లగా, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా నాయకులు బానోతు రవి చందర్ లు రెండవ సారి కూతకు వెళ్లి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా దనసరి సూర్య క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యా, క్రీడలకు పెద్ద పీట వేస్తుందని ఆయన తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని ఆయన సూచించారు. క్రీడలతో మానసికోల్లాసాని దోహదపడటమే గాక శరీర దృఢత్వాన్ని పెంపొందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్, పీఎస్సై మహేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా నాయకులు బానోతు రవి చందర్, వెంకటాపూర్, ములుగు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్య నారాయణ, ఎండీ. చాంద్ పాషా, మాజీ ఎంపీటీసీలు బానోతు భాస్కర్, మావురపు తిరుపతి రెడ్డి, వత్రి లక్ష్మీ దశరథం, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి, మాజీ ఎంపీటీసీ ములుగు మావురపు తిరుపతి రెడ్డి, పీఆర్టీయు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కలాం ఫౌండేషన్ ఆర్గనైజర్, లక్ష్మీదేవిపేట ప్రాథమిక పాఠశాల సీనియర్ టీచర్ పెండ్యాల సలేంద్రం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, జిల్లా నాయకులు మారం సుమన్ రెడ్డి, పీఈటీలు కందం రమేష్, పసరగొండ భాస్కర్, ఈర్ల మోహన్, శ్రావన్ కమిటీ, కోట సంపత్, ఆర్గనేజర్స్ చిర్ర హరీష్, ఇంచర్ల వంశీ, బండ నితిన్, బీరెల్లి రవితేజ, పాషా సిద్దు, మద్దల అజిత్, ములుగు, వెంకటాపూర్ మండలాల క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పేదలకు అండగా ఉంటున్న ప్రభుత్వం**

**ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటా**

**భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్ రావు**

**వాజేడు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** మండలానికి మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను మంగళవారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావ్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. మండలంలో పర్యటించిన ఆయన పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో 15 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి మంజూరు చేయిస్తానని తెలిపారు. విద్య, వైద్యం, సాగు నీరు, త్రాగునీరు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. వ్యవసాయం, ప్రాజెక్టులు, గిరిజన సంక్షేమం, మహిళా సంక్షేమం, తదితర అనేక సంక్షేమ పథకాలకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అంతకు ముందు రైతుల సమస్యలపై మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌కు వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ల విషయమై ఎన్‌పీడీసీఎల్ సిఎండీ అరుణ్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. తక్షణమే సమస్యను పరిష్కరించి, రైతులు నష్టపోకుండా విద్యుత్ సకాలంలో అందే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఆయన మండల కేంద్రానికి పూసూరు గ్రామాల మధ్య నిలిచి పోయిన రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి తక్షణమే జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పనులకు సంబంధించిన డీఎల్‌సీ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. మండలంలోని పలు సమస్యలను పరిష్కారించాల్సిందిగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళుతూ కొంత మంది అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ మార్పు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌ను చరవాణి ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపీడీఓ విజయ, సిఐ బండారి కుమార్, ఎస్సై హరీష్, మండల కాంగ్రెస్ నాయకులు కాకర్లపూడి విక్రాంత్, ప్రసాద రాజు, మాజీ జడ్పీటీసీ తల్లాడి పుష్పలత, కళ్యాణ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**-ప్రజల వద్దకు ప్రభుత్వ పథకాలు**



**ములుగు జిల్లా క్రైం (వెంకటాపురం) ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా అధికారులు కృషి చేయాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ అన్నారు. ప్రజా పరిపాలనపై ప్రజలకు నమ్మకం కలిగించేలా అధికారులు బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. మంగళ వారం వాజేడు వెంకటాపురం మండల కేంద్రాల్లో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల గురించి అధికారులకు సూచనలు చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బండారి కుమార్, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ లక్ష్మి రాజయ్య, వాజేడు మండల అధికారులు, వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతి, వాజేడు ఎస్ఐ రుద్రారపు హరీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులతో పరిచయం :**

మండలంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ క్రీడా కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. మంగళవారం జరిగిన క్రికెట్ ఆటలో బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్తేజాన్ని నింపారు. ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆట ప్రారంభించారు. క్రీడల పట్ల యువత ఆసక్తి కలిగి ఉండాలన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉన్నత ప్రతిభ కనబర్చాలన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు ఉన్నారు.

## అన్న దానం..మహా దానం..

**అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి**

**మాజీ ఎంపీపీ గంద్రకోట సుధీర్ యాదవ్**



**ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** అన్ని దానాలలో కన్నా దానం గొప్పదని ములుగు మాజీ ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. శ్రీ దుర్గా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారికి ఆకు పచ్చని వస్త్రాలతో అలంకరణ చేవారు. అనంతరం ములుగు మాజీ ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ల కుమారుడు జస్వంత్ జన్మదినం సందర్భంగా చండీయాగంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అలాగే మహా అన్నదాన కార్యక్రమంను నిర్వహించి భక్తులకు వితరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో భాగస్వామ్యం అవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అమ్మవారి దీవెనలు ములుగు జిల్లా ప్రజలపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. వారితో పాటు కమిటీ గౌరవ అధ్యక్షులు బండారి మోహన్ కుమార్, అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, కమిటీ సభ్యులు గట్ల సత్యనారాయణ, దొంతిరెడ్డి వాసుదేవా రెడ్డి, కొత్త సురేందర్, గట్ల శ్రీనివాస్ రెడ్డి, ఆవుల ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, కుమార్, జక్కుల సాంబయ్య, నిరంజన్, జస్వంత్, మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి**



**ములుగు జిల్లా, అక్టోబర్ 08, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ నేతృత్వం, టియన్‌జిఓస్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను నిర్వహించారు. ఈ బతుకమ్మ ఉత్సవంలో మహిళా ఉద్యోగులు వివిధ రూపాల్లో అలంకరించిన బతుకమ్మలతో వచ్చి బతుకమ్మ పాటలు పాడి, ఆడి కలెక్టరేట్‌కు పండుగ శోభను తీసుకువచ్చారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు బతుకమ్మ పండుగలో కనబడుతున్నాయి. బతుకమ్మ అంటే శక్తి అని, ఆ శక్తిని పూల ద్వారా పూజిస్తూ తెలంగాణలో బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నామన్నారు. ప్రతిరోజు మహిళలకు ఒక పండగ రోజు కావాలి. ఈ ఉత్సవాల్లో భాగం కావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ సంపత్ రావ్, జిల్లా కలెక్టరేట్ ఓ.ఓ రాజు కుమార్, ములుగు తాసిల్దారు విజయ్ భాస్కర్, డిడబ్ల్యుఓ శిరీష, టియన్‌జిఓస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, అసోసియేషన్ అధ్యక్షులు రాజేశ్వర్‌రావు, కోశాధికారి లాల్ నాయక్, జిల్లా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



## లక్ష్మీదేవిపేట తుమ్మల కుంటలో బ్రతుకమ్మ ఏర్పాట్లు



**వెంకటాపూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** సద్దుల బ్రతుకమ్మ సందర్భంగా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేటలోని తుమ్మల కుంటలో బ్రతుకమ్మ వేడుకలు జరుపుకునేందుకు గ్రామపంచాయతీ స్పెషలాఫీసర్ జీముడ రాజు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. గ్రామస్తుల అభిప్రాయం మేరకు తుమ్మల కుంటలో ఈ సారి బ్రతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని నిర్ణయించగా, లెవల్ చేయించి, మొరం పోయించి, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.

# జలగలంచ రోడ్డు యమ డేంజర్





ఏదో ఒక వాహనాన్ని ఇసుక లారీ ఢీ కొని ప్రమాదాలు

కారును ఢీ కొన్న ఇసుక లారీ

ఇద్దరికి గాయాలు

అడవిలో నిలిచిన బస్సులు, ఇతర వాహనాలు

రోడ్డు గుంతలు పడి ఇరుకుగా ఉండమే కారణం

హైవే అధికారులకు జలగలంచ రోడ్డుపై నిర్లక్ష్యమెందుకో

**తాడ్వాయి, అక్టోబర్ 08, ప్రభాతవార్త:** నిత్య ప్రయాణికులతో హైవే రోడ్డు రద్దీగా ఉంటుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డంతా కొట్టుకుపోయి గుంతలు పడి యమ డేంజర్‌గా మారింది. వారం రోజులలో జలగలంచ వద్ద వాహనాలను ఇసుక లారీలు ఢీ కొని పలువురికి గాయాలైనాయి. తాజాగా మండళవారం మధ్యాహ్నం హన్మకొండ వైపు నుండి ఏటూర్‌నాగారం వైపువాహనాల రాక పోకలు నడస్తున్నాయి. ఇసుక లారీలు వేగంగా వెళ్తున్నాయి. జలగలంచ వద్దకు కారు రాగానే వెనుక వైపు నుండి లారీ ఢీ కొట్టింది. డ్రైవర్ అప్రమత్తమై కారును కుడివైపుకు మలిపాడు. బ్రేక్ వేయడం మూలంగా కారు అదుపు తప్పి కల్వర్టు మీదకు వెళ్లి ఆగింది. కానీ వెనుక వైపు ఉన్న ఇద్దరికి గాయాలు కావడంతో వేరే వాహనంలో వరంగల్ తరలించారు. కారు బ్రేక్‌లు వేయకపోతే వాగులో బోల్తా పడేది. దీంతో పెద్ద పెను ప్రమాదం తప్పినట్లయింది. ఇసుక లారీల వల్ల ప్రతి రోజు ఏదో ఒక ప్రమాదం జరుగుతుంది. జలగలంచ రోడ్డుకు మరమ్మతులను నేసనల్ హైవే అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రయాణికుల ప్రాణాలతో చలగాలమాడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. వారం రోజుల క్రితం రెండు లారీలు ఢీకొనగా వెనుక లారీ డ్రైవర్‌కు రెండు కాళ్లు విరిగాయి. ఈ విధంగా రోడ్డంతా డేంజర్‌గా మారిందంటున్నారు. ఇదిలా ఉండగా డెంగ్యూ జర్వం పేషెంట్లను ఏటూర్‌నాగారం నుండి ములుగుకు తీసుకెళ్తున్నారు. జలగలంచ వద్దకు రాగానే రోడ్డు ప్రమాదం జరగడంతో వాహనాలు నిలిచిపోయాయి. ఇందులో అంబులెన్స్ కూడా నిలిచిపోయింది. లారీ డ్రైవర్ ఒకరు వచ్చి అంబులెన్స్‌కు దారి ఇవ్వాలని సీరియస్ అయ్యారు. దీంతో వాహనాల రాకపోకలకు లైను కదిలింది.

# మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

జిల్లా హబ్ ఫర్ ఎంపెవర్మెంట్ జెండర్ స్పెషలిస్ట్ స్రవంతి

**గోవిందరావుపేట, అక్టోబర్ 08, ప్రభాతవార్త :** మహిళా చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని మంగళవారం నాడు ములుగు జిల్లా హబ్ ఫర్ ఎంపవర్మెంట్ జెండర్ స్పెషలిస్ట్ స్రవంతి అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలోని డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ టీమ్ మరియు సఖి / వన్ స్టాప్ సెంటర్ రిస్ట్రిక్ట్, డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ నుండి జెండర్ స్పెషలిస్ట్ స్రవంతి ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండలంలోని కోటగడ్డ గ్రామంలోని ఎస్.హెచ్.జి. గ్రూప్ మహిళలకి అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్మెంట్ నుండి జెండర్ స్పెషలిస్ట్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్రవంతి మాట్లాడుతూ మహిళా సాధికారిత అంటే స్వేచ్ఛతో కూడిన అభివృద్ధి అని మహిళలకి ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాల గురించి వారు ఆర్థికంగా ఎలా అభివృద్ధి చెందాలి అని అర్హులైన మహిళలు ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలను ఎలా వినియోగించుకోవాలి అనే విషయాలను తెలిపారు. మరియు జెండర్ ఈక్వలిటీ, ఇంపార్టెన్స్ ఆఫ్ గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్ మరియు భేటి బచావో భేటీ పదవో అంశాలను వివరించి అదే విధంగా మహిళా చట్టాలపై అవగాహనా కల్పించడం జరిగింది. తదుపరి సఖి సిబ్బంది కేస్ వర్కర్ సాధన, పారా మెడికల్ రాధా మాట్లాడుతూ బాధిత మహిళల కోసం సఖి కేంద్రం 24/7 అందుబాటులో ఉంటుందని, మానసికంగా, శారీరకంగా లేదా




ఆర్థికంగా మహిళలు ఎవరి వల్ల అయిన ఇబ్బంది పడితే నిర్భయంగా సఖిని సంప్రదించి వారి సమస్యను తెలిపి పరిష్కారం పొందవచ్చు అని అన్నారు. బాధిత మహిళా వివరాలు కూడా గోప్యంగా ఉంచబడుతాయి అని, సఖి నుండి బాధిత మహిళలకి అందించే సేవల గురించి తెలిపారు. ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 హెల్ప్ లైన్ లా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బేబీ, సీసీ రజియా, ఆశవర్కర్ సుభద్ర, కోటగడ్డ గ్రామ మహిళలు తుమ్మల పద్మ,పాల్వాయి సీతమ్మ,సుజాత, ఇంద్రకంటి వెంకటమ్మ, పెరుమాళ్ల హైమావతి,పాల్వాయి అనిత, రమ, పోతరాజు స్వాతి, పోతరాజు ఈశ్వరి, పోతరాజు సుశీల, యనమాల లక్ష్మి, నల్లూరి శివ, మహిళలు పాల్గొన్నారు.

## భూపతిపురంలో త్రాగునీటి సమస్యపై పట్టింపేది ...?

వాటర్ ట్యాంక్ లీకజీతో నీరంతా వృధా

త్రాగునీరు లేక గొంతెండుతున్న గ్రామస్తులు

సమస్యలు తెలియజేద్దామంటే గ్రామాలకు రాని అధికారులు

**తాడ్వాయి, అక్టోబర్ 08, ప్రభాతవార్త:** మండంలోని భూపతిపురంలో త్రాగునీటి సమస్య నెలకొనగా, అధికారుల పట్టింపేలేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. చాలా రోజుల క్రితం గ్రామంలో మిషన్ భగరీథ ద్వారా వాటర్ ట్యాంకు నిర్మించారు. వాటర్ ట్యాంకు కింది భాగం పగిలిపోయి నీరంతా వృధాగా కరిగిపోతుంది. ట్యాంకులో చుక్క నీరు లేక పోవడంతో గిరిజ నులు, గొత్తె కోయలు దాహంతో అలమటిస్తున్నారు. సమస్యలు తెలియ జేద్దాం అంటే గ్రామాలకు



అధికారులు రావడం లేదని తెలుపు తున్నారు. ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారి సమస్యను పట్టించుకొని వాటర్ ట్యాంకులో నీరు లీకేజీ కాకుండా మరమ్మతులు చే యించాలని కోరుతున్నారు. లేని యెడల జిల్లా కలెక్టర్‌కు అధికారుల న్విహణపై ఫిర్యాదు చేస్తామని అంటున్నారు.

## తెలంగాణ పూల పండుగ "బతుకమ్మ పండుగ"

*ములుగు జిల్లా క్రైమ్, అక్టోబర్ 08, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా ఎస్పీ డా శబరీష్ ఐపిఎస్ తెలంగాణ ఆచార, సంప్రదాయాలకు ప్రతీక మన ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల వేడుక బతుకమ్మ పండుగను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా నిర్వహించారు. మహిళ పోలీస్ ఆడబిడ్డలందరూ ఆడిపాడి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ములుగు జిల్లా పోలీస్ ఆడబ్డిడలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.




## వైద్య సిబ్బంది నిర్లక్ష్యం

-ఆదివాసి మహిళకు ప్రాణాపాయం

**ములుగు జిల్లా క్రైం (వెంకటాపురం) ప్రభాతవార్త :**మండలంలోని ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం వలన ఆదివాసీ మహిళ తీవ్ర అనారోగ్య పాలైన సంఘటన చోటు చేసుకుంది. గిరిజన నాయకులు తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రి యందు చింత భువనేశ్వరికి (భర్త జగన్నాథం) సాధారణ ప్రసవం చేశారు. తరువాత ఆమెకు ఆరోగ్యం బాగోలేదని ఏటూరునాగారం పంపించి అక్కడ నుండి ములుగు, వరంగల్ ఎంజిఎంకు పంపించారు. అక్కడ వైద్యులు పరీక్షల నిమిత్తం సికెఎం మెటర్నరి హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. వైద్యులు పరీక్షించి ఆమెకు రెండు చోట్ల గర్భ సంచి పగిలింది. మూత్రనాళం, పొత్తి కడుపు కింది బాగం, వెన్నుపూస డిస్క్ దెబ్బతిన్నదని తెలిపారు. ప్రసవ సమయంలో వైద్యుల నిర్లక్ష్యం వలన ఇంతటి ప్రాణాపాయ సమస్య ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసవ సమయంలో డాక్టర్ లేకపోవడంతో సిబ్బంది ప్రసవం చేయడం వలనే ఇంతటి సమస్య ఏర్పడిందని అధికారులను ప్రశ్నించారు. అందుకు కారకులైన వైద్య సిబ్బందిని విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. చింత భువనేశ్వరికి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యేను, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు సోమరాజు, జగ్గయ్య,సతీష్, రామ్‌చందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఐసిడియస్ అద్వర్యంలో బతుకమ్మ సంభరాలు

ప్రభాతవార్త కన్నాయిగూడెం

మండలంలోని బతుకమ్మ సంబరాలలో భాగంగా ఐసిడియస్ సిడిపిఓ ప్రేమలత అధ్వర్యంలో మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా స్థానిక యంపిడిఓ వనిత హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మండలసూపర్‌వైజర్ పుష్పావతి,శ్రీవిద్య,అంగన్‌వాడి టిచర్స్ ,హెల్పర్స్ పాల్గోన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

*గోవిందరావుపేట, అక్టోబర్ 08, ప్రభాతవార్త :*



గోవిందరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో జోహార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాడు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జోహార్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని దేవతలను పూలతో కొలుస్తుండగా, ప్రకృతిలో విరివిగా లభించే తీరొక్క పూలతో బతుకమ్మలను కొలచే అత్యంత విశిష్టమైన పండుగని అన్నారు. ప్రతి సంవత్సరం ఆడబిడ్డలు అంతా ఒక్క దగ్గర ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగను రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కే. సాయి దుర్గా లక్ష్మి, ఎపీఓఎ ప్రసన్న, చల్వాయి గ్రామ పంచాయితీ సెక్రెటరీ భారతి, కోటగడ్డ గ్రామపంచాయతీ సెక్రెటరీ లలిత,పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అప్రమత్తంగా ఉండాలి: షీటీం

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సమీపంలో షీ టీం ద్వారా ప్రజలకు అవర్ నేస్ కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు వృద్ధులు కిశోర బాలికలు మొదలగువారు దొంగల బారిన పడకుండా పుస్తెలతాడులు తెంపుకు ఎత్తుకపోయే ప్రమాదం ఉన్నదని, అలాంటి అవకాశాలుంటే షీ టీంను సంప్రదించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. మహిళలు అప్రమత్తంగా ఉండాలని సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ కనక సారయ్య, షీ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌడన్నల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వరంగల్ ఎంపి డా.కడియం కావ్య



పొందిన కల్లుగీతా కార్మికులకు 87 మందికి కాటమయ్య రక్షణ కవచం (భద్రత కిట్) లను పరకాల ఎమ్మెల్యే, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య పంపిణీ చేశారు.

**పరకాల, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో కులవృత్తులను ప్రోత్సాహానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, కల్లు గీతా కార్మికుల రక్షణ కోసమే కాటమయ్య రక్షణ కిట్లు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని పరకాల ఎమ్మెల్యే, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు డా.కడియం కావ్య అన్నారు. పరకాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ హన్మకొండ, వరంగల్ జిల్లాల శిక్షణ

**ఎమ్మెల్యే మాట్లాడుతూ...**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గౌడన్నలకు వారి కుటుంబాలకు పూర్తి స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. గౌడన్నలకు గత ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా ఉపయోగపడేలా పథకాలు రూపొందించలేదని నిత్యం గౌడన్నలు సుమారు 15 నుండి 30 చెట్ల వరకు ఎక్కుతూ తమ జీవనోపాదిని వెల్లదీస్తున్నారన్నారు. రక్షణ కవచ కిట్ల ద్వారా గౌడన్నలు ప్రమాదాల భారిన పడకుండ ఉంటారని వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని దీనిని గౌడ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజక వర్గం వ్యాప్తంగా గీతా కార్మికులను గుర్తించి వారికి రక్షణ కిట్లను అందజేస్తామని తెలిపారు. గీతా కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా లేదా అని చూడాలని ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.

**ఎంపి డా.కడియం కావ్య మాట్లాడుతూ...**
అత్యంత ప్రమాదకర వృత్తిలో ఉన్న కల్లుగీతా కార్మికుల ప్రాణాలను రక్షించేందుకు కాటమయ్య రక్షణ కవచాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్నట్లు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల వృత్తులను బలోపేతానికి కృషి చేయడంతో పాటు వారి సంక్షేమానికి, భద్రతకు భరోసా ఇస్తుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ...

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి**
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మట వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల మహిళా ఉద్యోగులు తయారు చేసిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులతో బతుకమ్మ ఆడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, తెలంగాణ పండుగల్లో బతుకమ్మ ప్రత్యేక స్థానం ఉందని, మన పండుగ, మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక ఈ బతుకమ్మ అని అన్నారు. పూలను దేవతగా పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని ఈ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్నదని తెలిపారు. బతుకమ్మ పండుగ ఎంతో గనమైన పండుగని ఈ పండుగ మన తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తుందని అన్నారు. ఆడపడుచులు బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ...**
బతుకమ్మ పండుగ మన సంస్కృతికి అద్దం పడుతున్నదని, బతుకమ్మ పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల మహిళా ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు, మహిళ సంఘాలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏఎన్ఎస్ ఆధ్వర్యంలో బాలగోపాల్ 15వ సంస్మరణ సభ

### పౌరహక్కుల నేతకు ఘన నివాళి

### ఆదివాసల ఆత్మబంధువు బాలగోపాల్



**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాతవార్త :**
పౌర హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నత వ్యక్తి బాలగోపాల్ అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి అన్నారు. పౌర హక్కుల నేత బాలగోపాల్ 15వ సంస్మరణ సభ ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో వెంకటాపురం సొసైటీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. గతంలో న్యాయస్థానంలో తీర్పులు జరిగి. అన్యాయానికి గురైన ఆదివాసీల పక్షాన న్యాయ పోరాటం చేసి రెస్ జ్యూడికేటా అనే న్యాయ సూత్రాన్ని సాధించినట్లు నర్సింహా మూర్తి తెలిపారు. దీని ద్వారా మళ్ళీ కోర్టులో కేసు ఓపెన్ చేసి న్యాయం కోసం పోరాటం చేసే అవకాశం ఉందన్నారు. ఒకే మనిషి ఒకే విలువ ఉండాలని పోరాటం చేశారని అన్నారు. డబ్బు, పలుకుబడి, కులాన్ని బట్టి విలువ ఇవ్వకూడదు అని బాలగోపాల్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు నర్సింహా మూర్తి తెలియజేసారు. ముఖ్యఅతిథులుగా సీనియర్ ఉపాద్యాయులు ఎట్టి బాబురావు, చింత సర్వేశ్వర్రావు, సిద్దబోయిన సర్వేష్, కుచ్చింటి చిరంజీవి పాల్గొన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు ఎట్టి బాబురావు మాట్లాడుతూ ఆదివాసీ, బడుగు బలహీన వర్గాల హక్కుల గొంతుక అయి పాలకులను ప్రశించాడని తెలియజేశారు. రాజ్యాంగ బద్దమైన న్యాయమైన శాంతియుత పోరాటం చేయడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు పాఠాలతో పాటు సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతలపైన పోరాటం చేసినట్లు ఆయన తెలిపారు. అరుదైన గణిత మేధావి అన్నారు. ఆదివాసీ చట్టాలు అయిన 1/70 పెసా చట్టాల అమలు కోసం ఆదివాసీల పక్షాన బాలగోపాల్ పోరాటం చేసినట్లు ఈ సందర్భంగా చింత సర్వేశ్వరరావు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వేలాది ఎకరాల భూములను ఆదివాసీలకు దక్కడానికి బాలగోపాల్ పోరాటమే కారణం అన్నారు. ఆయన జీవిత ప్రయాణం ఎంతో ఆదర్శవంతమైనదని అన్నారు. న్యాయవాదిగా అణగారిన వర్గాల కోసం న్యాయపోరాటం చేసినట్లు తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నిలుపుదల చేయాలని బాల గోపాల్ పాదయాత్ర చేసాడని అన్నారు. ప్రతి మనిషికి కనీస మానవ హక్కులు అవసరం అని తుడుం దెబ్బ జిల్లా నాయకులు కుచ్చింటి చిరంజీవి అన్నారు. మొట్టమొదటి సారిగా బాలగోపాల్ సేవల గురించిఈ ప్రాంత ప్రజలకు పరిచయం చేసిన ఏఎన్ఎస్ నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు. ఆదివాసీల పైన వలస గిరిజనేతురుల మూక దాడులు పెరుగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దబోయిన సర్వేశ్వర్రావు మాట్లాడుతూ బాలగోపాల్ చంరిత్రను పాఠ్యంశాల్లో పొందు పరచాలని కోరినారు. తద్వారా ఆయన నిస్వార్థ సేవలు ప్రజలకు తెలిసే అవకాశం ఉందన్నారు. ఈ శతాబ్దపు చరిత్ర గతిని మార్చిన గొప్ప నాయకుడు అన్నారు. జిఓ3ని సాధించుటలో బాలగోపాల్ కృషి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండల అధ్యక్షులు మొడెం నాగరాజు, వెంకటాపురం మండల కార్యదంర్శి చేలే రాజేష్, గొంది కామేష్, ప్రశాంత్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కేయూలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 8 ప్రభాతవార్త :**
తెలంగాణ ఆడపడచుల ఆత్మగౌరవ ప్రతిక బతుకమ్మ అని కేయూ రిజిస్ట్రార్ ప్రొ.ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ బోధనా బోధనేతర మహిళా ఉద్యోగుల సారథ్యంలో ఉదయం పరిపాలన భవన ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మసంబరాలలో పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం మహిళా ఉద్యోగినిలను ఉద్దేశించి ప్రసంగించారు.

తెలంగాణ మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో నిర్వహించే ఏకైక పండుగ బతుకమ్మ, మనలో ఉత్సాహం నింపడంతోపాటు మనోధైర్యం విజయకాంక్ష చేకూర్చాలని అన్నారు. పాలకమండలి సభ్యురాళ్లు డాక్టర్ బి.రమ, డాక్టర్ అనితరెడ్డి, డాక్టర్ బి.సుకుమారి మాట్లాడారు. కార్యక్రమంలో దూరవిద్య సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షాలు, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, సహాయ రిజిస్ట్రార్‌లు లింగంపల్లి రాము, ప్రణయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్యా డిగ్రీ, పీజీ పునఃప్రవేశాలకు అవకాశం

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 8 ప్రభాతవార్త :**
సంచాలకులు ప్రొ.వి.రామచంద్రం దూరవిద్యాకేంద్రం అందిస్తున్న డిగ్రీ, పీజీ కోర్సులలో గతంలో ప్రవేశాలు పొంది మధ్యలో ఆపివేసిన విద్యార్థులకు పునః ప్రవేశాలకు రీ అడ్మిషన్ అవకావం కల్పిస్తున్నట్లుతెలిపారు. దూరవిద్యలో 2023-24విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానం అమలులోకి వచ్చింది. అందువల్ల గతంలో ఇయర్ వైస్‌లో వివిధ డిగ్రీ, పీజీకోర్సులలో ప్రవేశాలు పొందిన వారికి కోర్సులు పూర్తి చేయడానికి నిర్మిత వ్యవధి ఉన్నందున ఈ అవకాశం కల్పిస్తున్నామన్నారు. సెమిస్టర్ విధానం మొదలైన తరువాత ఒక సంవత్సరం వరకే ఇయర్ వైజ్ పరీక్షలు రాసి కోర్సులు పూర్తి చేయాల్సి ఉంటుందని, డిగ్రీ 2013-14నుంచి పీజీ 2018-19 నుంచి ప్రవేశాలు పొందిన అన్ని బ్యాచ్‌ల విద్యార్థులు ఈనెల 30వరకు రీ అడ్మిషన్ తీసుకోవడానికి అవకాశం ఉందని, ఇందుకోసం రీ అడ్మిషన్ ఫీజు కోర్సు, కోర్సు ఫీజు చెల్లించాలన్నారు. ఈ అవకాశం వినియోగించుకొని నవంబరు, డిసెంబరులో జరిగే పరీక్షలురాసి కోర్సులు పూర్తి చేయగలరని దూరవిద్యసంచాలకులు ప్రొ.వల్లూరి రామచంద్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గురువులే మాకు దైవం

### గురువుల దీవెన మాకు శ్రీరామరక్ష.. 2005-06పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కురవి, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**
గురువులు నేర్పిన విద్యాబుద్దులే శ్రీరామరక్షగా చేసుకొని నాటి పూర్వ విద్యార్థులు ఉన్నత పదవులను అదిరోహించారు. మండలకేంద్రంలోని ఫంక్షన్‌హాల్లో మంగళవారం 2005-06 బ్యాచ్‌కు చెందిన పదొవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా 19ఏళ్ల తర్వాత కలుసుకున్న వారు ఒకరినోకరు పలకరించుకొని కష్టసుఖాలు తెలుసుకొని సంతోషంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి చదువు చెప్పిన గురువులకు, తల్లిదండ్రులకు, తమ గ్రామాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని వారి కొనియాడారు. వారు ఎంచుకున్న రంగంలో ఎంతో ప్రతిభను కనబర్చి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు వివిధ రంగాల్లో ఉన్నతస్థాయికి చేరుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత గురువులనే దైవంగా భావించామని వారు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను భోధించారన్నారు. నాడు గురువులు తమకు క్రమశిక్షణతో కలగిన విద్యాబుద్దులు చెప్పడం ద్వారా తాము ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామన్నారు. వారు చెప్పిన ప్రతి పాఠ్యంశాలను కష్టపడి ఇష్టంగా చదివామన్నారు. అనంతరం నాటి గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించి గురువుల ఆశీస్సులు ఎల్లవేళలా మాకు ఉండాలని వారు ఆకాంక్షించారు. వారు నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు బొడ్ల నారాయణరావు, వై.రవీందర్, వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, వీరయ్య, రాములు, శ్రీరాములు, నాగేశ్వర్‌రావు, సైదుల్‌రెడ్డి, సురేందర్, గిరిజ. విద్యార్థిని విద్యార్థులు మహేష్, శ్వేత, నరేష్, వెంకటయ్య, శోభారాణి, సంపత్, విజయ, నర్సయ్య, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు జెసీ ఏర్పాటు

### గౌరవాధ్యక్షులుగా పశ్చిమ ఎమ్మెల్యేన్య నాయిని రాజేందర్ రెడ్డి

### కమిటీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు జెసీ ఏర్పాటు చేయడం జరిగింది. జెసి గౌరవాధ్యక్షులుగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు. అధ్యక్షులుగా కొత్తకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వక్కాల రాణాసాగర్‌ను ఎన్నుకున్నారు. మహానగర పాలక సంస్థలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో విభాగాల్లో పని చేస్తున్న సిబ్బంది తమ సమస్యలను జెసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా పని చేస్తుందని తెలిపారు. కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఔట్ సోర్సింగ్ జెసికి నిర్భయంగా తెలపాలని కోరుతూ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏకగ్రీవ ఎన్నికలో చీఫ్ అడ్వైజర్‌గా నాయిని లక్ష్మారెడ్డి, అధ్యక్షులుగా కొత్తకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వక్కల రాణాసాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సుద్దాల కుమార్, రేపూడి కిశోర్, నేరేళ్ల కుమార్, పిండిరవి, రంగు యుగేందర్, సోంపెల్లి సురేందర్, కోశాధికారులుగా ఎర్ర రాము, ఎర్ర అరుణ్, ఉపాధ్యక్షులుగా కుమ్మరి అశోక్, ఎలప్పుకొండ చిరంజీవి, బొక్క రాజేష్, ఎకు వరలక్ష్మి, దామెర రాజు, అవినాస్ కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.






## బల్దియాలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### ఆడిపాడిన నగర మేయర్, కలెక్టర్, కమిషనర్

### పాల్గొన్న మహిళా కార్పొరేటర్లు, ఉద్యోగులు



**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జిడబ్ల్యుఎంసి ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ కలెక్టర్ డా.సత్యశారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, మహిళా కార్పొరేటర్లు పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, గుండు చందన, పూర్ణచందర్, ఈదురు అరుణ విక్టర్, జన్ను శిభారాణి, బస్వరాజు శిరీష, దేవరకొండ విజయలక్ష్మి, సురేందర్, విజయశ్రీ, రాజోలీ, పోశాల పద్మ, తూర్పాటి సులోచన, ఆడెపు స్వప్న, బైరబోయిన ఉమా దామోదర్, బల్దియా సెక్రటరీ విజయలక్ష్మి, ఉపకమిషనర్, మహిళా ఉద్యోగులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. తంగేడు పూలు, గునుగుపూలు, బంతిపూలు, చామంతులతో అందంగా పేర్చి మహిళందరూ ఒకచోట చేరి ఆడిపాడి సందడిగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ సందర్భంగా వరంగల్ మహానగర ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తఎలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు పండుగలకు పెద్దపీట వేయడం ఎంతో ఆనందకరమని అన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలందరికీ ఏకం చేసిన పండుగ బతుకమ్మ అని గుర్తు చేశారు. సద్దుల బతుకమ్మ ఆడుకోవడానికి మహిళలకు ఇబ్బందులు కలగకుండా బల్దియా తరుపున లైటింగ్, డస్టింగ్, బతుకమ్మ విగ్రహాలకు కలరింగ్ తదితర ఏర్పాట్లు చేశామని అన్నారు. దీంతో పాటుగా దసరా ఉత్సవాలకు కూడా ఏర్పాట్లు పెద్దఎత్తున చేస్తున్నామని అన్నారు. మహిళలకు, ప్రకృతికి, పూలకు ముడిపడే పండుగ అన్నారు. మన పూర్వీకులు పూలను చెరువులో నిమజ్జనం చేయడం వల్ల నీటిలోని కలుషితాలు పోయి శుభ్రం అవుతుందన్నారు. కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా పూలను పూజించి దేవతలుగా చూసుకునే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. ఈ పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలను వచ్చిన ఆడపడుచులకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేసిన కార్పొరేటర్లు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.

## మిల్స్ కాలనీ ఠాణా ఇన్స్‌పెక్టర్‌గా జె.వెంకటరత్నం

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 08, ప్రభాతవార్త**



వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల పోలీసు ఇన్స్‌పెక్టర్‌ల బదిలీలు జరిగాయి. వీటిలో భాగంగా మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా జె.వెంకట రత్నం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఎస్ఐలు సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకంక్షలు తెలిపారు.

## భద్రకాళి ఆలయం వద్ద ట్రాఫిక్ నియంత్రణకు సహకరించండి

### వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ




**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 08, ప్రభాతవార్త**

భద్రకాళి దేవాలయంలో శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్న వేళ ఆ దారి మొత్తం కిక్కిరిపోయే జనంతో పాటు కిలోమీటరు మేర వాహనాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ విషయాన్ని సామాజిక మాద్యమాల్లో వచ్చిన సమాచారంతో స్పందించిన వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ భద్రకాళి ఆలయం వద్ద ట్రాఫిక్ జామ్‌ను త్వరితగతిన క్లియర్ చేసి రాకపోకలను సులభతరం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు భద్రకాళి ఆలయానికి వచ్చే భక్తులందరూ విధిగా తమ వాహనాలను ఓ వరుస క్రమంలో నిలిపి వచ్చే వాహనాలకు, భక్తులకు ఎటువంటి అంతరాయం కలిగించకుండా చూడాలని ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## యదేచ్ఛగా వన్యప్రాణుల వేట..

### అడవిలో జంతువుల వేటను ఆపలేకపోతున్న అధికారులు?

### కిందస్థాయి అటవీశాఖ సిబ్బందికి ముడుపులు మూడుతున్నాయని ఆరోపణలు?

### వన్యప్రాణుల మాంసం విక్రయాల్లో వచ్చిన సొమ్ములలో స్థానిక అటవీ శాఖ అధికారులకు వాటాలు?

**ములుగు జిల్లా, ప్రభాతవార్త :**

జిల్లాలో ఏదో ఒక మూల వన్యప్రాణుల వధ యదేచ్ఛగా కొనసాగుతుంది. జిల్లా అటవీ శాఖ అధికార యంత్రాంగం కల్లుగప్పి కిందిస్థాయి అటవీ శాఖ సిబ్బంది వేటగాళ్లకు సహకరిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు ప్రజల నుంచి వినపడుతున్నాయి. అటవీ శాఖలోని కొందరి అధికారుల ఆశీస్సులతోనే వేటగాళ్లు నిర్భయంగా అడవిలో జంతువులను వేటాడుతున్నారని తెలుస్తోంది. వన్యప్రాణులను వేటాడుతున్న వేటగాళ్లను అధికారులు కటకటాల పాలు చేసిన జిల్లాలో వన్యప్రాణుల వేట ఆగడం లేదు. వన్యప్రాణులను మట్టుపెట్టిన సంఘటనలలో అధికారులకు చిక్కినవి అతి తక్కువేనని ప్రజలు అంటున్నారు. ఈ క్రమంలో అధికారుల కళ్లు గప్పి వన్యప్రాణులను వేటాడి టియస్03యుడి5117 నంబర్ గల ఆటలో తరలిస్తున్న ముఠా గుట్టును అటవీశాఖ అధికారులు చేదించారు. ములుగు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్ తెలిపన వివరాల ప్రకారం ములుగు మండలం జాకారం గ్రామ సమీపంలో అడవి పందిని, అడవి పిల్లిని హతమార్చి ఆటలో తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు జాకారం గ్రామ సమీపంలో ఫారెస్ట్ అధికారులు తనిఖీ చేయగా ఒక ప్యాసింజర్ ఆటోలో చనిపోయి కాల్చిన అడవి పంది, అడవిపిల్లిని గుర్తించి తరలిస్తున్న 6 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చనున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి వన్య ప్రాణాలును వేటాడిన కత్తులను చనిపోయిన పంది, అడవి పిల్లిని టియస్03యుడి5117 నంబర్ గల ఆటోను చేసుకున్నారు. మానవులు, ఇతర జీవరాశులతో కలిసి ఏర్పడే సహజ ప్రపంచమే ప్రకృతి, అడవుల నరికివేత వన్యప్రాణుల జీవనానికి అడ్డంకిగా మారాయి. జీవరాశులకు ఆవాస యోగ్యం లేక నశించిపోతున్నాయి. వేటగాళ్ల బారిన పడి అనేక జంతువులుగా హతమారుస్తున్నాయి. వేటగాళ్ల బారిన పడి అనేక జంతువులుగా హతమార్తున్నాయి. పాత కాలంలో రైతు పంట రాగానే కొన్ని వరి కంకులను ఇంటి ముందు వేలాడదీస్తే పిట్టలు వచ్చి తినేవి. భారత ప్రభుత్వం వన్యప్రాణులను సంరక్షించడంకోసం అంతరించిపోతున్న జంతువుల పునర్జీవనం కోసం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టం తెచ్చింది. ఈ చట్టం ప్రకారం వన్యప్రాణులను వేటాడినా వాటి జీవనానికి ఆటంకం కలిగించినా నేరం. వన్యప్రాణులను వేటాడితే 7 సంవత్సరాల నుండి 10 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష పడుతుంది.





## విధులను సక్రమంగా నిర్వర్తించాలి

**గార్ల, అక్టోబర్8 ప్రభాతవార్త:**

రోగులకు అందుబాటులో ఉంటు విధులను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. మంగళవారం ముల్కనూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను తనిఖీచేసి వైద్యసిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మండలంలోని ఆరోగ్య పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. రోగులకు నిత్యం అందుబాటులో ఉంటు వైద్యం అందించాలని, విధులను నిర్లక్ష్యం చేయరాదని, వహిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ విశిష్టత, సంస్కృతి సంప్రదాయాలను పాటించాలని సూచించారు. వైద్యసిబ్బందికి ముందస్తు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యఅదికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, డాక్టర్ నవీన్‌కుమార్, డిపిఓ రవీందర్, హెచ్ఈఓ రామకృష్ణ, మంగమ్మ, సక్కుబాయి, ఎంఎల్ మెచ్‌పి,లు సూపర్‌వైజర్లు ఇస్మాయిల్‌బేగ్, ఏఎన్ఎంలు, తదితరులున్నారు.



# పొరపాట్లకు తావులేకుండా వరిధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఖరీఫ్-2024-25సీజన్‌కు సంబంధించిన సన్న,దొడ్డురకం వరిధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి పొరపాట్లు లేకుండా సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఖరీఫ్ సీజన్ వరిధాన్యం కొనుగోలుపై ఏఈఓలు, డీపీఎంలు, ఏపీఎంలు కొనుగోలుకేంద్రాల నిర్వాహకులు, కమ్యునిటీ కోఆర్డినేటర్‌లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండులక్షల అరవై వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని, ఇందులో దాదాపు 55వేల మెట్రిక్ టన్నుల సన్నరకం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నట్లు వివరించారు. అలాగే జిల్లాలో 180దొడ్డురకం, 116సన్నరకం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్ఠాత్మకంగా సన్నరకం ధాన్యంపై రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ బోనస్ 48గంటల్లో



రైతుల అకౌంట్‌లలోకిజమ అవుతుందన్నారు. ఈనేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డురకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూమెంట్‌ప్లాన్ రిజిస్టర్‌లను సన్న, దొడ్డురకానికి వేరుగా నిర్వహించాలన్నారు. ఈ రిజిస్టర్‌లలో రైతుపేరు, ఫోన్‌నంబర్, సమయం, స్థలం, రైతుసంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రతీ కేంద్రానికి దొడ్డురకానికి జెఎస్(సి-కోర్స్) 1,2,3,4 అని,సన్నరకానికి జెఎన్(ఎస్-సన్నాలు) 1,2,3,4 అని ఇలా కోడ్‌ను కేటాయించామన్నారు. ఈ కోడ్‌ను ప్రతీ ధాన్యం బస్తాలపై ఉండాలని, దీనిని ప్రతీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని, దొడ్డురకానికి పచ్చదారం, సన్నరకానికి ఎర్రదారం ఉండాలని, ఏఈఓలు ప్రతీ కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారు. ఈ రెండురకాల ధాన్యం తరలింపుకు వేర్వేరుగా రవాణా సౌకర్యం కల్పించాలని, ధాన్యం తేమశాతం 17గా ఉండాలని, వానలపట్ల అప్రమత్తంగా ఉంటూ రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలన్నారు. సన్నబియ్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఓపీఎంఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఏ కేంద్రంలో అయినా ఈ సన్నాలకు రూ.500బోనస్ పట్ల అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. గన్నీబ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్‌లు, చెక్‌పోస్టులు, టోకెన్ల జారీ, వేయింగ్ మెషిన్‌లు, ప్యాడీ క్లీనర్‌లు, తదితరాల ఏర్పాటుకు అన్నిచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీఆర్డీఓ వసంత, డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, డీఎం సివిల్ హాతీరాం, ఇతర సంబంధిత అధికారులు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## 9న కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబురాలు

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

జనగామ టౌన్, అక్టోబరు 8 ప్రభాతవార్త :



జనగామ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 9న సాయంత్రం 4గంటలకు బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా కలెక్టరేట్‌లోని అన్నిశాఖల మహిళా ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొనాలని, వివిధ శాఖల వారీగా పేర్చిన బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందచేస్తామని తెలియచేశారు.

## బైక్ అపహరించిన వ్యక్తికి తొమ్మిదినెలల శిక్ష

జనగామ టౌన్, అక్టోబరు 8 ప్రభాతవార్త : ఇంటిముందుపార్కు చేసిన బైక్‌ను దొంగతనం చేసిన నిందితునికి మంగళవారం జనగామ కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఇ.సుచరిత తొమ్మిదినెలల శిక్షతోపాటు వందరూపాయల ఫైన్ విధించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. జనగామ పట్టణం బాలాజీనగర్‌కు చెందిన లోనె మధుమోహన్ జీ అనే వ్యక్తి ఆగస్టు 15, 2023రోజు ఇంటికి తాళం వేసి దైవదర్శనంకోసం తిరుపతికి వెళ్లగా అతని ఇంటిపక్క వ్యక్తి మధుమోహన్ జీ కి ఫోన్ చేసి ఇంటి తాళం తీసి ఉందని సమాచారం అందించగా తిరుపతినుంచి వచ్చిన తన ఇంటి డోర్లు తెరిచి చూడగా బీరువాలోని బట్టలు చిందరవందరగా పడేసి కబోర్డులో ఉన్న అతని స్కూటీ కీస్ తీసుకుని ఇంటిముందు పార్కుచేసిన హోండా యాక్టీవా ను దొంగిలించినట్లు తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసినట్లు తెలిపారు. కాగా ఎస్ఐ జి.అరుణ్ బైక్ దొంగతనం చేసిన నిందితుడు నారపాక దశరథను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించగా మంగళవారం నిందితుడికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత తొమ్మిదినెలల శిక్షతోపాటు వందరూపాయలు ఫైన్ విధించినట్లు తెలిపారు.

## అష్టదళ పాద పద్మారాధన పూజ

చిల్పూరు, అక్టోబరు 8 ప్రభాతవార్త :



చిల్పూరు మండల కేంద్రంలో శ్రీబుగులు వేంకటేశ్వర స్వామి సన్నిధిలో అత్యంత వైభవంగా ఆలయంలో మంగళ వారం పురస్కరించుకుని స్వామివారికి అష్టదళ పాదపద్మారాధన పూజ, బంగారు పద్మాలతో నిర్వహించారు. ఈకార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.మోహన్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయ మాజీ ఛైర్మన్, శాశ్వత దాత పొట్లపల్లిన శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. వివిధ గ్రామాలనుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



భూముల లే ఔట్ క్రమబద్ధీకరణ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా కుడా పరిధిలోని చిల్పూరు, స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గడ్ మండలాల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సర్వే ప్రక్రియపై తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, రెవెన్యూ, నీటిపారుదల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ కుడా పరిధిలోని చిల్పూరు, స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గడ్ మూడు మండలాల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు మొత్తం 7,433 వచ్చాయని, ఇందులో భాగంగా 633సర్వే ప్రక్రియ పూర్తయ్యిందని, మిగిలిన 6,800పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని, గ్రామాలు, మండలాల వారీగా ట్రాకింగ్ షీట్ ఏర్పాటు చేసుకోవాలని, మండలస్థాయిలో యాక్షన్‌ప్లాన్‌ను రూపొందించుకోవాలని, సర్వేనంబర్‌ల వారీగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఈడీఎం గౌతమ్‌రెడ్డి, మూడు మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, రెవెన్యూ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీ

**- ఒకరు మృతి.. మరొకరికి తీవ్రగాయాలు**

తరిగొప్పుల, అక్టోబరు 8 ప్రభాతవార్త :



ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన తరిగొప్పుల మండలకేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎస్ఐ అయ్యల శ్వేత తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి గ్రామానికిచెందిన గొలుసుల రాములు(70) అనే వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్‌పై అదే గ్రామ క్రాస్‌రోడ్డ దాటుతున్న క్రమంలో జనగామ రోడ్డునుంచి ద్విచక్రవాహనంపై తరిగొప్పులకు వస్తున్న జిల్లాకేంద్రానికిచెందిన నారోజు విక్రమ్(32) అనే వ్యక్తి బైక్ రెండు ఎదురెదురుగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన రాములు అనే వృద్ధుడు జనగామ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందగా, విక్రమ్‌ను మెరుగైన చికిత్సనిమిత్తం హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పీడీఎఫ్ బియ్యం పట్టివేత

చిల్పూరు, అక్టోబరు 8 ప్రభాతవార్త :



చిల్పూరు మండలం చిన్నపెండ్యాల నుంచి నమిలిగొండకు గ్రామానికి చెందిన మోకాల సారయ్య టీఎస్27 టి 4407నంబరు గల ట్రాలీ ఆటోలో ఐదుక్వింటాళ్లు 13వేల రూపాయల విలువ ఉన్న పీడీఎఫ్ బియ్యంను పట్టుకున్నట్లు ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా సారయ్యను అరెస్టుచేసి ఆటోను సీజ్‌చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జీవన్‌కుమార్, కానిస్టేబుల్ వీరన్న పాల్గొన్నారు.

# పీఆర్‌టీయుటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా మిర్యాల రమేష్

జనగామ టౌన్, అక్టోబరు 8 ప్రభాతవార్త : పీఆర్‌టీయుటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా జనగామ జిల్లాకేంద్రానికి చెందిన మిర్యాల రమేష్ నియమితులయ్యారు. పీఆర్‌టీయు టీఎస్ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఏర్పాటు చేసిన నూతనకార్యవర్గంలో జనగామ జిల్లాకేంద్రంలోని ధర్మకంచ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా (హిందీ) పనిచేస్తున్న మిర్యాల రమేష్ ను రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సంఘ సీనియర్ ఉపాధ్యాయులు సంఘ శ్రేయోభిలాషి అయిన రమేష్ కు రాష్ట్ర కార్యవర్గంలో సముచిత స్థానం కల్పించినందుకు ఆ శాఖ అధ్యక్షుడు శ్రీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, జనగామ మండల అధ్యక్షులు బొగ్గారపు శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి ఎండి.జలీల్ ధన్యవాదాలు



తెలియచేశారు. అనంతరం నూతనంగా నియమితులైన రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ నిబద్ధతగల ప్రాథమిక సభ్యులందరికి సంఘం తప్పనిసరిగా సముచిత స్థానం కల్పిస్తుందని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నియమితులైన తన నియామకమే ఇందుకు నిదర్శనం అని అన్నారు.

# ప్రధాని నోట బంజార మాట ఎంతో హర్షణీయం

**-మాజీ ఎంపి సీతారాంనాయక్**

నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త

75 ఏండ్ల స్వాతంత్ర్య భారత దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి బంజాల సంక్షేమం ఇతిహాసం గూర్చి మాట్లాడటం ఎంతో హర్షనీయమని బంజారాల ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన మొదటి ప్రధానమంత్రి నరేంద్రమోడి అని మహబూబాబాద్ మాజీ ఎంపి ప్రొఫేసర్ సీతరామ్‌నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బిజెపి నాయకులు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ఇంటి వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీతారామ్‌నాయక్ మాట్లాడుతూ దేశ చారిత్రిక గ్రంధాలలో బంజారాల ఇతిహాసం బందింపబడిఉందని ఇలాంటి ఇతిహాసాన్ని గుర్తించి బంజారల ప్రకృతి పరమైన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు 900 కోట్లతో మహారాష్ట్ర పౌరగడ్‌లో మిల్లియం స్థాపనకు పూనుకోవడం బంజారా త్యాగదనులైన అగ్రం బాబాజీ, సంత్‌శ్రీసేవాలాల్ మహారాజ్, లక్కిషాలను గుర్తించడం హర్షనీయమన్నారు. దేశంలో ఆదిమ బంజారాకు ఎంతో చరిత్ర



ఉందని వీరి సాంస్కృతి సంప్రదాయాలు హరప్ప సింధు నాగరికతను పోలి ఉన్నాయన్నారు. బంజారా బాష మాట్లాడుతూ బ్రతుకు దెరువు కోసం సంచార జీవనం పద్దతులను అలవర్చుకున్న వీరిని పలు రాష్ట్రాలలో పలు రకాలుగా పిలుస్తున్నారన్నారు. ఇన్ని సంవత్స రాలు దేశాన్ని పరిపాలించిన ఏ ప్రధానమంత్రి బంజార జాతి బిడ్డల గూర్చి ఆలోచించక పోవడం విడ్డూరమన్నారు. నరేంద్రమోడి నోట బంజారా బాషా, వేషలు రావడం 12 కోట్ల బంజారాల ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. దేశంలో 21 రాష్ట్రాల్లో బంజారా జాతి వారు విస్తరించి ఉన్నారని అదేవిధంగా మన రాష్ట్ర జనాభాలో పదిశాతం ఉన్న బంజారాలు 79 శాసన సభ నియోజకవర్గాలలో గెలువు ఓటములను ప్రభావం చూపుతారన్నారు. కొంత మందికి అవగాహన లేక బంజారాలను అవహేలన చేస్తున్నారన్నారు. బంజారా బాషాను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చి సంత్ సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా దేశ వ్యాప్తంగా నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో సేవాలాల్ పేరుతో ఆధ్యాత్మిక కేంద్రాన్ని నెలకొల్పాలన్నారు. ప్రధాని మోడికి కృతజ్ఞతగా నేడు పట్టణంలో పాలాభిషేకం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, కంభంపాటి ప్రతాప్, నియోజకవర్గ కన్వీనర్ ఒడ్డెపల్లి నర్సింహరాములు, రేసు శ్రీనివాస్, జిల్లా ఎస్టీ మోర్చ అధ్యక్షుడు బానోతు వీరన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం అంజనేయులు, పంజాల రాము, మహేందర్‌రెడ్డి, నేదురు రాజేందర్, రంజిత్, అచ్చ దయాకర్, గూడూరు సందీప్, జుర్రు రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకల వసతుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు

చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త



ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బతుకమ్మ దసరా వేడుకల ఏర్పాట్ల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని ఎంపిడివో శ్రీవాణి అన్నారు. బతుకమ్మ సంబురాలను పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రత్యేక అధికారులతో ఎంపిడివో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామ గ్రామాల్లో వేడుకల నిర్వాహణపై కార్యదర్శులతో సమీక్షించి వివరాలు తెలుసుకున్నారు. గ్రామాల్లో బతుకమ్మ నిర్వహించే ప్రదేశాలలో లైట్లు నీళ్ల ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ముఖ్యంగా చెత్తాచెదారం లేకుండా పరిశుద్య నివారణ పనులు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరా నిరంతరం కొనసాగాలన్నారు. వేడుకల నిర్వాహణకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు లేకుండా వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరపాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఫణి, కుమార్, ఎస్ఐ, రాజేష్‌రెడ్డి, ఎంపివో శ్రీధర్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రపల్లిలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు

నెక్కొండ, అక్టోబర్ 8, ప్రభాతవార్త

నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామంలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపి నాగేంద్రమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీష, గ్రామ పార్టీ అధ్యక్షులు శివకుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గ్రామ పార్టీ కార్యదర్శి దొంగల వేణు, మహిళ కమిటీ కార్యదర్శి జక్కు భాగ్య, మాజీ ఉపసర్పంచ్ బాలరాజు, మాజీ వార్డు మెంబర్ శివపార్వతి, హుస్సేనీ, పార్టీ కార్యదర్శి పాల్గొన్నారు.



## ఆరు ఉద్యోగాలకు అర్హత సాధించిన అభినవ సరస్వతి

**-అభినందించిన మండల ప్రజలు, తల్లిదండ్రులు**

నల్లబెల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త



ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక ఉద్యోగానికి సుమారు పది నుండి 15మంది పోటీ పడుతున్న తరుణంలో ఓ మహిళా కష్టపడి ఇష్టంగా చదువుకొని ప్రతి తరగతిలో మొదటి స్థానం సాధించడంతో పాటు జిల్లా రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి ఒకేసారి ఆరు గెజిటెడ్ పోస్టులకు అభినవ సరస్వతిల అర్హత సాధించిన ఘట్టం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ఓ ఉపాధ్యాయుడు వడ్లూరి విష్ణు-రమా దంపతులు కూతురు చిన్ననాటి నుండి



ప్రాథమిక పాఠశాల సెకండరి పాఠశాలల్లో సైతం ప్రథమ స్థానంలో నిలిచి ఇంటర్మీడియట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడంతో పాటు వరంగల్ పాలిటెక్నికల్ కాలేజీలో సివిల్ ఇంజనీరింగ్ కోర్సు ఈసెట్ స్టేట్ మొదటి ర్యాంకు సాధించింది. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో బిఈతో పాటు గేట్ పరీక్షలు రాసి అందులో ప్రథమ స్థానం సాధించడంతో పాటు ఎంఇ పూర్తి చేసింది. ఇందులో సైతం విశ్వవిద్యాలయ టాపర్‌గా నిలిచింది. తాను సాధించిన ఆరు గెజిట్ పోస్టులు ఏఈఈ స్టేట్ 7, పాలిటెక్నిక్ స్టేట్ 2 బాలికల విభాగంలో, ఇస్రో నెల్లూరు, బెంగుళూరు నేషనల్ టాపర్ ఏఇలో స్టేట్ మూడో టాపర్‌గా టిపిబివోలో స్టేట్ 14వ ర్యాంకు జోన్-4లో ఐదవ ర్యాంకు సాధించి ఓపెన్ కేటగిరిలో ఉన్నటువంటి అన్ని ఉద్యోగాలకు అర్హత సాధించింది. ప్రస్తుతం ఏఈఈలో రోడ్లు, భవనాల శాఖ సబ్‌డివిజన్ కొలువు సాధించి కరీంనగర్ జిల్లాలో ఉద్యోగం చేస్తున్న తరుణంలో ఈ ఉద్యోగంతో పాటు మరో ఐదు గెజిటెడ్ ఉద్యోగాలకు అర్హత సాధించడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నేడు జరుగబోయే ఉపాధ్యాయ నియామకాల్లో సైతం లెక్చరర్ ఉద్యోగానికి సైతం అర్హత సాధించడంతో మండల ప్రజలు వడ్లూరి శ్వేతను అభినవ సరస్వతిగా అభివర్ణిస్తూ అభినందించారు. తల్లిదండ్రులు ఆనందోత్సవాల మధ్య కూలురుకు మిఠాయి తినిపించి పలువురితో ఈ ఆనందాన్ని పంచుకున్నారు. ఎట్టకేలకు ఓ మహిళా విభాగంలో రాష్ట్ర, దేశ స్థాయిలో ఆరు గెజిట్ ఉద్యోగాలకు అర్హత సాధించడం పట్ల విద్యావంతులు మేదావులు, శ్వేతను అభినందించారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఎట్టకేలకు విడుదలైన శ్రీరాంసాగర్ నీళ్లు

**-చివర ఆయకట్టు వరకు సాగునీరందించడమే ప్రభుత్వ లక్ష్యం**

నల్లబెల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త





నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీళ్లు కెనాల్ ద్వారా విడుదల కావడంతో మండల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు విడుదల కావడంతో నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ మాట్లాడుతూ రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని దానికి నిదర్శనం రైతులకు అవసరం ఉన్నప్పుడు ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నేడు నీరందించడమే అని ఆయన పేర్కొన్నారు. చివరి ఆయకట్టు వరకు అన్నదాతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరందించడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రైతులు పడుతున్న సాగునీటి సమస్యను తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా సాగునీరు విడుదల చేయించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఎస్సీరెస్పీ నీటి విడుదలతో అన్నదాతల్లో ఆనందం కనిపిస్తుందని సాగునీరు అందడం ద్వారా పంటలు సమృద్ధిగా పండుతాయని ఆయన తెలిపారు.

## వల్లభ్‌నగర్ దుర్గామాత మండపానికి ఉత్తమ అవార్డు

నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త



నాళ్లం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో దేవి శరన్నరాత్రి ఉత్సవములు నిర్వహిస్తున్న సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా దుర్గామాత ప్రతిష్ట ఉత్తమ మండపాల అవార్డుల ఎంపిక కమిటీ మంగళవారం నర్సంపేట వల్లభ్‌నగర్ మల్లంపల్లి రోడ్డులో గల దుర్గామాత మండపాన్ని సందర్శించి ఇంత అద్భుతంగా నిర్మించిన అమ్మవారి మండపాన్ని ఉత్తమ మండపంగా ఎంపిక చేసి ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ కమిటీ ప్రథమ బహుమతిని నాళ్లం విజయ్ కుమార్‌కి అవార్డు అందజేశారు. టిపిసిసి మెంబర్ పెండెం రామానంద్, నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్, సిఐ రమణమూర్తి, ఎస్సైలు రవికుమార్, అరుణ్, దిలీప్ మరియు న్యూఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## దుగ్గొండిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

దుగ్గొండి, అక్టోబర్ 8, ప్రభాతవార్త



మండల కేంద్రం తిమ్మంపేట శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహాలక్ష్మి అమ్మవారు అవతరణలో దర్శనం ఇచ్చారు. అంగరంగ వైభవంగా పూజలు చేశారు. రాము, భరద్వాజ్, కడివెండి శివశర్మ, భక్తులు ప్రతాప్, కక్కెర్ల రాజేష్, సాంబలక్ష్మి, బూర్గుల శ్రీదేవి, అజయ్, అల్వాల పవన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి మహిళాశక్తి కాంటీన్లు

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో మంగళవారం డిఆర్డీఏ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ను శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వార మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారికి ఋణ సదుపాయాలు అందించి ఆదాయాభివృద్ధి కార్యక్రమం చేపట్టుటకు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. మహిళా సాధికారతను సాధించుటకు రాబోయే 5 సంవత్సరాలలో చిరు వ్యాపారాలను ప్రోత్సహిస్తూ సంఘ సభ్యులకు నైపుణ్యం శిక్షణ ప్యాకింగ్ మరియు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ను నెలకొల్పనున్నట్లు తెలిపారు. గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మంచి కార్యక్రమాన్ని చేపట్టిందని మహిళలు సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి మరో పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ కాంటీన్లలో వివిధ రకాల పోషకాలు కలిగిన ఆహార పదార్థాలతో పాటు నాణ్యతకు మారుపేరుగా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలు రుచి చూసిన వారు ఆహారపదార్థాలు అమ్మ చేతి వంటలా ఉన్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ అవినాష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

బచ్చన్నపేట, అక్టోబరు 8 ప్రభాతవార్త :



తెలంగాణలో పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని టీఆర్ఎస్ మండలపార్టీ కోఆర్డినేటర్ ఫిరోజ్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ కానుకగా బతుకమ్మ చీరలు ప్రతీ ఇంటి ఆడబిడ్డకు పంపిణీ చేసేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటివరకు కూడా బతుకమ్మ చీరల ఊసేలేదని అన్నారు. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకురూ.2500 ఇస్తానని చెప్పి సంవత్సరం గడిచినా ఇంతవరకు ఆ పథకం అమలే లేదన్నారు. పెళ్లి అయిన మహిళలకు లక్షరూపాయలతోపాటు బంగారం ఇస్తానని మాయమాటలు చెప్పి మోసం చేశారని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు 2లక్షల రుణమాఫీ ఎవరికి కూడా కాలేదు. రైతుభరోసా కాదుకదా ఇప్పటివరకు రైతుబంధుకూడా వేయలేదని దుయ్యబట్టారు. అలాగే 33కోట్లలు పెట్టి రైతు రుణమాఫీ రైతుబంధు ఎగ్గొట్టాలి అని ప్రభుత్వం ఆలోచిస్తూ దాని, ఎట్టిపరిస్థితుల్లో ప్రతీ రైతుకు రుణమాఫీ జరిగే వరకు ప్రతీ రైతు అకౌంట్ రైతుబంధు జమ అయ్యేవరకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున మా పోరాటాలు ఉంటాయని తెలియచేశారు. డైవర్ట్స్ రాజకీయాలు మాని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల పథకాలు అమలు చేసేవిధంగా ప్రభుత్వం పనిచేయాలని సూచించారు.

## రోవర్ స్కౌట్ లీడర్‌ను సన్మానించిన పీఎం

భూపాలపల్లి, అక్టోబర్08, ప్రభాతవార్త

భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడల్ట్ లీడర్ మీట్ పట్టణంలోని సింగరేణి పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోవర్ స్కౌట్ లీడర్ డి సంజీవరావును పర్సనల్ మేనేజర్ మారుతి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడల్ట్ లీడర్స్ అందరూ వారి వారి గ్రూప్‌లలో నైపుణ్యం సంపాదించి తదుపరి విద్యార్థులకు ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా వివిధ ఏరియాల నుండి 52 మంది రోవర్స్ స్కౌట్స్ లీడర్స్, స్కౌట్స్ మాస్టర్లు, రేంజర్ టీం లీడర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంకు డిస్ట్రిక్ ఆర్గనైజింగ్ కమిషనర్ వి వెంకటస్వామి, కమిషనర్ కే భాస్కర్, సాయినిరంజన్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావన్‌కుమార్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి



తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎస్పీ కిరణ్ ఖరే దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహిళ పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా పోలీసు ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులతో ఎస్పీ కిరణ్ ఖరే, ఎస్పీ సతీమణి దిశా ఆటపాటలతో బతుకమ్మ ఆడి సంబరాలు చేశారు. బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో మహిళ పోలీస్ అధికారులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పూలనే దేవుడిలా భావిసూత బతుకమ్మ ఉత్సవాలు జరుపడం కేవలం మన రాష్ట్రంలోనే ఉందన్నారు. పండగ వాతావరణంలో తీరొక్క పూలతో కలర్‌ఫుల్‌గా జరుగుతున్న ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగ బతుకమ్మను అత్యంత వైభవంగా జరుపుకోవాలన్నారు. జిల్లా ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మ జరుపుకుంటారన్నారు. జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, కష్టాలను తొలగించాలని గౌరమ్మను ప్రార్థిస్తున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్ బోనాల కిషన్ దంపతులు, భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు ఏ.సంపత్ రావు, జి. రామ్మోహన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఘనంగా నివాళ్ళు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

గార్ల, అక్టోబర్8 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ గార్ల పట్టణ అధ్యక్షులు గాజుల గణేష్ తండ్రి గాజుల రాజన్న అనారోగ్యం మృతి చెందగా ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, రైతుసమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, నాయకులతో కలిసి సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు బుడిగ మురళి, తదితరులున్నారు.

# జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

చిట్యాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త



మండల కేంద్ర శివారు రాంనగర్కు చెందిన శనిగరపు మొగిలి మొబైల్ ఫోన్ పంటచేను వద్దకు వెళుతుండగా పోగొట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు మొగిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ హైదరాబాదులో ఉన్నట్లుగా గుర్తించి, అక్కడినుండి మొబైల్ ఫోన్ రికవరీ చేసుకొని, బాధితుడు మొగిలికి అప్పగించారు. కార్యక్రమంలో మహిళ కానిస్టేబుల్లు కోమల, మమత, కానిస్టేబుల్ లాల్‌సింగ్‌లను ఎస్సైలు శ్రావణ్ కుమార్, శాఖాన్, ప్రొవిజినరీ ఎస్ఐలు సిబ్బందిని అభినందించారు.

## దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**-ఎమ్మెల్యే సత్యనారాయణ రావు**

గణపురం, అక్టోబర్ 8, ప్రభాతవార్త



దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని బుద్దారం గ్రామంలో రామాలయంలో నెలకొల్పినటువంటి దుర్గామాత అమ్మవారికి మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ పద్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలంతా ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల నాయకులు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి రూపంలో దుర్గామాత

గణపురం, అక్టోబర్ 8, ప్రభాతవార్త



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం 5వ రోజు దుర్గామాతను శ్రీ మహాలక్ష్మి రూపంలో ప్రత్యే కంగా అలంకరించారు. మండల కేంద్రంలో బొద్దుల ప్రణీత శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి దుర్గామాత మండపం వద్ద సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అర్చకులు వినయ్ తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

## మృతుడి కుటుంబానికి 50కిలోల బియ్యం పంపిణి

చిట్యాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మృతుడు బుర్ర మహేష్ కుటుంబ సభ్యులను సిఐ మల్లేష్ గన్‌మెన్ పులి అశోక్ గౌడ్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం 50 కిలోల బియ్యాన్ని అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

**-ఎమ్మెల్యే మురళినాయక్**

*మహబూబాబాద్,అక్టోబర్8,(ప్రభాతవార్త):*



కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్, నెల్లికుదురు, గూడూరు, కేసముద్రం మండలాల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసముద్రం మండలానికి 16చెక్కులకు గాను 12లక్షల 3,500, గూడూరు మండలానికి 9చెక్కులకు గాను 2.31లక్షలు, మహబూబాబాద్ మండలానికి 26చెక్కులకు గాను 84లక్షల 7వేలు, నెల్లికుదురు మండలంలో 23చెక్కులకు గాను 6.43లక్షల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. మొత్తం 74మంది లబ్ధిదారులకు 20లక్షల, 85వేల, 500 రూపాయల చెక్కులను అందజేశామన్నారు. అదేవిధంగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను రక్షించుకుందాం

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్,అక్టోబర్8,(ప్రభాతవార్త):*



నేటి సమాజంలో బతుకమ్మలను ఎలా రక్షించుకుంటున్నామో ఆడపిల్లలను కూడా అదేవిధంగా రక్షించుకుందామని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. మంగళవారం సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి ఆధ్వర్యంలో సంబంధిత గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ భ్రూణ హత్యల ద్వారా ఆడపిల్లలను చంపకుండా చూడాలన్నారు. సమాజంలో ఆడపిల్లల నిష్పత్తిని పెంచాలని అన్ని రంగాల్లో వారు ఎదగడానికి తొడ్పాటు అందించాలని సూచించారు. సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ డేవిడ్, డాక్టర్ అశోక్‌లు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజుల సెలవు

*మహబూబాబాద్ టౌన్,అక్టోబర్8,(ప్రభాతవార్త):*

జిల్లాకేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజుల వరుస సెలవులు ప్రకటించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మంగళవారం తెలిపారు. 10న దుర్గాష్టమి, 11న మహార్నవమి, 12న విజయదశమి, 13న ఆదివారం సెలవు కావడంతో మొత్తంగా నాలుగు రోజులు వ్యవసాయ మార్కెట్ యార్డు బందన కానుంది. రైతులు గమనించి తమ సరుకును నాలుగు రోజులు మార్కెట్‌కు తీసుకరావొద్దని కోరారు.

# వార్త కథనానికి స్పందన

*కురవి,అక్టోబర్8,(ప్రభాతవార్త):*

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మండలంలోని ముత్యాలమ్మకుంట దెబ్బతినడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న క్రమంలో వార్త దినపత్రికలో వచ్చిన 'చెరువు కట్టను పూడ్చారు.. కుంటను మరిచారు' అనే కథనానికి స్పందన లభించింది. గ్రామ పురోహితుడు బుక్క వీరన్న ప్రజలు,రైతులు ఇబ్బందులు పడుతుండగా చలించిపోయిన వీరన్న తన సొంత ఖర్చుతో కట్టిపోయించి మరమత్తు పనులు చేయించారు. దీంతో పలువురు గ్రామపెద్దలు, ప్రజలు బుక్క వీరన్నను అభినందించారు.



# తెలంగాణ రాష్ట్ర ఓబిసి వర్కింగ్ ప్రసిడెంట్‌గా మేకల వీరన్న

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్8,(ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర ఓబిసి వర్కింగ్ ప్రసిడెంట్‌గా మేకల వీరన్న ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక బెల్లయ్యనాయక్ క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఆల్‌ఇండియా ఓబిసి చైర్మన్ కెప్టెన్ అజయ్‌సింగ్‌యాదవ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌లతో ప్రజాప్రతినిధులకు, జిల్లా నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేకల శివయాదవ్, సీతారాములు, టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, గఫూర్, శంకర్‌నాయక్, కొత్త యుగందర్, ముంజాల రాజేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పూలను పూజించే పండుగ బతుకమ్మ

**-డియంహెచ్‌వో డాక్టర్ మురళిధర్**

*మరిపెడ,అక్టోబర్8,(ప్రభాతవార్త):*



రాష్ట్రంలో నిర్వహించే అన్ని పండుగలోకెల్లా బతుకమ్మ పండుగ ఎంతో ప్రాముఖ్యమైందని పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ రవినాయక్, ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారిణి ఎం.ఎల్లమ్మ ఆధ్వర్యంలో ఏడవ రోజు వేపకాయ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా డియంహెచ్‌వో హాజరై బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు. మహిళల్లో చైతన్యం పెరిగి అందరు కలసిమెలసి ఆనందంగా ఉండడానికి ఈ పండుగ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, ఉషారాణి, శ్రీదేవి, రాణి, శ్రీలత, అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు, పిహెచ్‌సి సిబ్బంది మంగమ్మ, విజయలక్ష్మి, సుదర్శన్, లక్ష్మి, మాధవి, స్టాఫ్ నర్సులు, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామిలు అమలు చేయాలి

*కురవి,అక్టోబర్8,(ప్రభాతవార్త):*



రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు రైతాంగానికి ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ పూర్తి కావోస్తున్నా రైతులకు పెట్టుబడికి కావాల్సిన రైతు భరోసా ఇప్పటి వరకు జమకాకపోవడం శోచనీయం అన్నారు. ఇప్పటి వరకు కేవలం 50శాతం మందికి మాత్రమే 2లక్షల రుణమాఫి జరిగిందని మిగిలిన వారికి వెంటనే రుణమాఫి చేయాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తెగిన చెరువులు, కుంటలకు మరమత్తులు చేయించి ఎస్సారెస్పి జలాలచే చెరువులను, కుంటలను నింపాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, గ్రామ కార్యదర్శి తురక రమేష్, ఉప్పలయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

# దుర్గామాతకు ధనలక్ష్మి రూపంలో అలంకరణ

*బయ్యారం,అక్టోబర్8,(ప్రభాతవార్త):*



మండలకేంద్రంలోని గాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి విగ్రహానికి 6వ రోజు కరెన్సీ నోట్లతో ధనలక్ష్మి రూపంలో చెరుకుపల్లి నర్సయ్య–నాగమణి దంపతులు 5వేలతో అలంకరించారు. దీంతో అమ్మవారు ధనలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అదేవిధంగా స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న అమ్మవారి విగ్రహానికి 3వేలతో అలంకరించారు. ఈ సందర్భంగా బయ్యారం పిఏసిఎస్ డైరెక్టర్ చెరుకుపల్లి నాగమణి, నర్సయ్య దంపతుల భక్తిని మెచ్చి పలువురు అభినందించారు. ఇదేరీతిలో అమ్మవారికి ప్రతి యెటా సహాయ సహకారాలు అందించాలని, దుర్గామాత కటాక్షం వారిపై ఉండాలని పలువురు ఆకాంక్షించారు.

# సమాచార హక్కు చట్టం వారోత్సవాలు నిర్వహించాలి

**-జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్**

*మరిపెడ,అక్టోబర్8,(ప్రభాతవార్త):*



సమాచార హక్కుచట్టం అమల్లోకి వచ్చిన 12అక్టోబర్2005ను పురస్కరించుకొని అక్టోబర్ 14నుండి 19వరకు వారోత్సవాలు నిర్వహించాలని సమాచార హక్కుచట్టం జిల్లా అధ్యక్షులు తప్పెట్ల విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దారు దొడ్డారపు సైదులకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వశాఖ ఉద్యోగులకు సహాయ పౌర సమాచార అధికారులకు, సంబందిత సెక్షన్ ఉద్యోగులకు, ప్రజలకు ధరకాస్తుదారులకు సమాచార హక్కుచట్టం 2005పై అవగాహన కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ వారోత్సవాల్లో వ్యాసరచన, క్విజ్ పోటీలు, అవగాహన సదస్సులు, ర్యాలీలు, వన్ కే, టూ కే రన్‌లు నిర్వహించాలన్నారు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(3), 4(4), 26(1) ఎబిసిడి లను అనుసరిస్తూ వారోత్సవాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, మల్లేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొలి ప్రయత్నంలోనే 2 ప్రభుత్వ ఉద్యోగాలు

*కురవి,అక్టోబర్8,(ప్రభాతవార్త):*



మండలంలోని తిర్మలాపురం గ్రామానికి చెందిన ఎం.డి హనీఫ్–శామ దంపతుల చిన్న కుమార్తె ఎం.డి షాహెదాబేగం కేవలం 8నెలల వ్యవదిలోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాదించారు. కష్టపడి ఇష్టంగా ప్రయత్నిస్తే ఏదైనా సాదించవచ్చని నిరూపించారు. ఇప్పటికే మహబూబాబాద్ ట్రైబల్ గురుకులంలో టిజిటి హింది అద్యాపకురాలిగా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం విడుదలైన డిఎస్సిలో స్కూల్ అసిస్టెంట్ హిందిలో జిల్లా రెండవ ర్యాంకు సాదించారు. తన సొదరుడు నజీమ్‌పాషా, భర్త అక్బర్‌పాషాల సహకారంతోనే ఈ విజయం సాద్యమైందని వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందిస్తున్నారు.

# ఝాన్సీరెడ్డిని పరామర్శించిన ప్రభుత్వ విప్

తొర్రూరు,అక్టోబర్ 10,(ప్రభాతవార్త)

గత కొద్దిరోజుల క్రితం ప్రమాదానికి గురై హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గృహంలో వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని మంగళవారం డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్ మంగళవారం మర్యాదరపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రామచంద్రు నాయక్ మాట్లాడుతూ ప్రమాదానికి గురైన ఝాన్సీ రెడ్డి క్రమంగా కోలుకుంటున్నారని,24 గంటలు ఝాన్సీ రెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్య బృందం పర్యవేక్షిస్తుందన్నారు.ఝాన్సీ రెడ్డి మానసికంగా దృఢంగా ఉన్నారని,మరికొద్ది రోజుల్లో ప్రజాక్షేత్రంలోకి వచ్చి తమ సేవలను కొనసాగిస్తారని తెలిపారు.పరామర్శించిన వారిలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జాటోత్ నెహ్రూ నాయక్,పెదగాని కళావతి సోమయ్య,తొర్రూరు మున్సిపల్ కౌన్సిలర్ నర్కూటి గజానంద్,నాయకులు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి,కల్లూరి కుశాల్,జింజిరాల మనోహర్,పోరుపాటి రామ్మోహన్ రెడ్డి,బొమ్మన బోయిన కుమార్,పాల శ్రీనివాస్,పైండ్ల సోమయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## రాష్ట్ర ఉపాధ్యక్షులుగా యాకయ్య

తొర్రూరు,అక్టోబర్ 10,(ప్రభాతవార్త)



పిఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా హరిపిరాల గ్రామానికి చెందిన,మరిపెడ మండలం చిల్లంచర్ల పాఠశాలలో ఎస్.ఎ(మ్యాస్)గా పనిచేస్తున్న రామెపెల్లి యాకయ్య గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైనట్లు ఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి,మహబూబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంకబద్రి నారాయణ మిర్యాల సతీష్ రెడ్డి తెలిపారు.గత 22వ సంవత్సరాలుగా ఆర్‌టీయూ సంఘంలో వివిధహోదాలలో పనిచేసి సంఘ అభివృద్ధికి పాటుపడినందుకు గుర్తింపుగా నేడు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు చెప్పారు.గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా,తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శిగా,తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు.పటిష్టం కోసం కృషి చేశారన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రాయపల్లి యాకయ్య గారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నా సేవలను గుర్తించి ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.రాబోయేను కాలంలో సంఘం పటిష్టతకు కృషి చేస్తానని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని అన్నారు.

## ఝాన్సీరెడ్డి కోలుకోవాలని పూజలు

తొర్రూరు,అక్టోబర్ 10,(ప్రభాతవార్త)



కాంగ్రెస్ పాలకుర్తి నియజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ మండలంలోని వెంకటాపురం గ్రామ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో దుర్గ మాత విగ్రహం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఝాన్సీ రెడ్డి ప్రమాదవశాత్తు కాలుకు ప్యాక్చర్ కావడంతో హైదరాబాదులో చికిత్స పొందుతున్న ఝాన్సీ రెడ్డి కోలుకోవాలని కోరుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,వెంకటాపురం మాజీ సర్పంచ్ లు చిత్తలూరి కల్పన-శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఝాన్సీ రెడ్డి త్వరలో కోలుకొని ప్రజాసేవలో పాల్గొనాలని ఆభగవంతున్ని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రులు

దంతాలపల్లి,అక్టోబర్ 8,(ప్రభాతవార్త)



మండల కేంద్రంలో దేవిశరన్నవారాత్రులు ఉత్సవ కమిటీ ఇధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.మంగళవారం దుర్గభవాణి అమ్మవారు కాత్యయణీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది.కాగ స్థానిక ఎస్పై పిల్లల రాజు దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చీకటి మహేష్‌గౌడ్, అక్కెర యుగేందర్,టి పూర్ణచందర్‌రెడ్డి,ఒలాద్రి వెంకట్‌రెడ్డి, అర్జున్, వెంకట్,అజయ్‌రెడ్డి,సాయి కుమార్, ప్రవీణ్, మురళి, రాణిరెడ్డి, ఉమేష్, రాములు,అనీల్,అశోక్,భవాణి,మాలదారులు,భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కమిటీలో బొమ్మరాతి సాయిలు

నెల్లికుదురు,అక్టోబర్ 8, (ప్రభాతవార్త)

పిఆర్‌టియు రాష్ట్ర ఎన్నికల్లో భాగంగా ఈ నెల 7,8న హైద్రబాద్‌లో నిర్వహించిన ఎన్నికల్లో మండలానికి సుముచిత స్థానం దక్కింది.కాగ మండలం నుండి అసోసియేట్ అధ్యక్షులుగా మగ్గురు,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇద్దరు, రాష్ట్ర కార్యదర్శులుగా ఇద్దరికి చోటు దక్కింది.కాగ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికైన వారిలో శ్రీరామగిరి ప్రాథమికోన్నత పాఠశాలలో విదులు నిర్వహిస్తున్న బొమ్మరాతి సాయిలుతోపాటు పలువురు ఉన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సిపిఎస్‌ను తక్షణమే రద్దుచేసి,హెల్తు కార్డులు అందించాలని,దసరా ముందు పెండింగ్ బిల్లులు చెల్లించమే కాకుండా డిఏ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీల్లో వివిధ అసోసియేట్ అధ్యక్షులుగా,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా,రాష్ట్ర కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పిఆర్‌టియు మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొత్త నరసింహారెడ్డి,గొట్టిముక్కల శ్రీనివాస్‌రెడ్డిలతోపాటు పలువురు ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందచేత

నెల్లికుదురు,అక్టోబర్ 8, (ప్రభాతవార్త)



మండలంలోని జామ్లా తండాకు చెందిన భూక్య బోడిహుస్సెన్‌కు మంగళవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే డా.మురళినాయక్‌హ చేతుల మీదుగా చెక్కును అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్యపాల్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,మాజీ ఎంపిటీసి గుగులోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వరస్వామి ఊరేగింపు

ఇనుగుర్తి,అక్టోబర్ 8, (ప్రభాతవార్త)

మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఊరేగింపు ఉత్సవాలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా దేవాలయం నుండి వెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను స్వామివారి రథంపై ఉంచి ప్రధాన కూడళ్లలో ఎడ్లబండ్లు,ట్రాక్టర్లతో ఊరేగింపు నిర్వహించి తమ గ్రామాన్ని చల్లంగా చూడాలని వేడుకున్నారు.కాగ వందల సంవత్సరాలుగా ఎండ్లబండ్లు తిరుగుడు కార్యక్రమం నిర్వహిస్తుండటం విశేషం.



## ఉపాధ్యాయ కొలువుల్లో హవా

నర్సింహులపేట,అక్టోబర్ 8,(ప్రభాతవార్త)



ఉపాధ్యాయుల కొలువుల్లో నర్సింహులపేట మండల కేంద్రంనుండి 9మంది ఉపాధ్యాయ కొలువులు సాధించి జిల్లాలో ఆదర్శవంతంగా నిలిచింది.పట్టుదల సాధన తోడైతే సాధించలేనిది ఏదిలేదని,చదువులకు పేదరికం అడ్డురాదని నిరూపించారు మండల కేంద్ర యువకులు.2024డిఎస్సిలో మంగళవారం ఒకే గ్రామం నుండి 9మంది ఉపాధ్యాయ కొలువులు సాదించడంలో గ్రామంలో ఆనందకరమైన వాతావరణం నెలకొంది,వీరిలో 1పోస్టు స్కూల్ అసిస్టెంట్,1పోస్టు లాంగ్వేజ్ పండిట్,3పోస్టులు పిఈటి,1పోస్టు ఎస్‌జిటి,మరో 4పోస్టులు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.ఎంపికైనవారిలో సమ్మెట ప్రభాకర్ ,సుంకరి రవి, బోగి వెంకటేష్,ఏర నాగి, తేజస్వని, పోచారం, వీరేందర్, దోమల యాకస్వామి,మల్లం కవిత,లింగాల మమత,బోగి యామినిలను గ్రామప్రజలు అభినందిస్తున్నారు.

## రోడ్డుకు ఇరువైపులా ప్రమాధకరంగా చెట్లు

చిన్నగూడూరు,అక్టోబర్8,(ప్రభాతవార్త)



మండలం లోని మేఘ్యతండా గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ప్రమాధకరంగా చెట్లు ఉన్నాయని వెంటనే వాటిని తొలగించాలని మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు బాదావత్ సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా ఏపుగా చెట్లు పెరిగాయని వాటి కొమ్మలు రోడ్డుపైకి వాలడంతో ఎదురుగా వచ్చే ప్రయాణికులు కనిపించడం లేదని తద్వారా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. సంబందిత అధికారులు వెంటనె చొరవ తీసుకొని అట్టి చెట్లను తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భూక్య చిరంజీవి, మహిళా అధ్యక్షురాలు బాదావత్ అంకు, నాయకులు నరేష్, లక్ష్మణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

చిన్నగూడూరు,అక్టోబర్8,(ప్రభాతవార్త)



మండలకేంద్రంలో గత కొద్దిరోజుల నుండి వీది దీపాలు వెలుగకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వార్త దినపత్రికలో ప్రచురించిన వెలుగని దీపాలు అనే కథనానికి స్పందన లభించింది. మంగళవారం గ్రామపంచాయతీ అధికార్యదర్శి సోమన్న సిబ్బందితో వీది దీపాలు ఏర్పాటు చేయించారు. ప్రజల సమస్యలను ప్రచురించి పరిష్కారం అయ్యే విధంగా కృషిచేసిన వార్త దినపత్రిక విలేఖరిని పలువురు అభినందించారు.

# దసరా వేడుకలకు సిద్ధమవుతున్న గూడూరు

*గూడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త*

గూడూరు మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం నిర్వహించినట్టుగానే ఈసారి కూడా దసరా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు. గతంలో స్థానిక హిందూ ఉత్సవసమితి, గ్రామపంచాయతిల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగేవి. ఈసారి పంచాయతి పాలకవర్గం లేకపోవడంతో దసరా నిర్వహణపై సందిగ్ధత ఏర్పడగా గ్రామస్తులందరు సమావేశమై హిందూఉత్సవ సమితి ఆధ్వర్యంలోనే ఈ వేడుకలు నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించడంతో ఉత్సవ సమితి ప్రతినిధులు ఆ దిశగా చర్యలకు ఉపక్రమించారు. ఈనెల 10న సద్దుల బతుకమ్మ, 12న దసరా పండుగ ఉండడంతో ఆరోజు నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసే దిశగా ముందుకు కదులుతున్నారు. దసరా సందర్భంగా తొలుత గ్రామంలోని బొడ్రాయి వద్ద అనాదిగా వస్తున్న సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వహించిన అనంతరం అంగడి మైదానంలో రావణాసుర సంహార ఘట్టం నిర్వహిస్తారు. స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయం నుండి స్వామివారిని అశ్వవాహనంపై ఊరేగిస్తూ అంగడి మైదానం వద్దకు చేరుకున్న తర్వాత అక్కడ శమి పూజ నిర్వహించి ఆ తర్వాత రావణాసుర వధ నిర్వహిస్తారు. చెడుపై మంచి సాధించిన



విజయానికి గుర్తుగా దసరా రోజు దశకంఠుడి భారీ కటౌట్‌ను వేలాది మంది సందర్శకుల హర్షద్వానాల మధ్య బాణసంచాతో దగ్ధం చేస్తారు. ఈ సారి ఈవేడుక కొరకు రావణాసురిడి భారీ కటౌట్‌ను రూపొందిస్తున్నారు. దసరా వేడుక నిర్వహించే అంగడి మైదానంలో వేదిక నిర్మాణం చేపట్టి దశకంఠుడి భారీ కటౌట్‌ను బిగించేందుకు సుమారు 50 అడుగుల ఎత్తుతో ఫ్రేమ్‌ను సిద్ధం చేసారు. ప్రధాన రహదారిపై అలంకరించిన విద్యుద్దీపాలు పట్టణానికి పండుగ శోభను తెచ్చిపెట్టాయి. అదేవిధంగా బతుకమ్మఘాట్ వద్ద కూడా ఈనెల 10న నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ ఉత్సవాల కొరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఫ్లైబాల్ పోటీల్లో వివేకవర్ధిని విద్యార్థుల ప్రతిభ

*కేసముద్రం, అక్టోబర్ 8, ప్రభాతవార్త*



తెలంగాణ ఫ్లైబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఫ్లైబాల్ క్రీడల్లో కేసముద్రం శ్రీవివేకవర్ధిని పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టు పక్షాన తమ పాఠశాల విద్యార్థులు జి ఆదర్శ్, పి అయ్యప్ప, ఎస్ యశ్వంత్, ఎం అజయ్‌లు పాల్గొని జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి సాధించారని, బాలికల జట్టుకు తమ పాఠశాల విద్యార్థిని జి మంజుల సారథ్యం వహించడమే కాకుండా విద్యార్థినులు జి ఐశ్వర్య, వి సింధు, జె రాజేశ్వరిలు పాల్గొని జాతీయ స్థాయిలో తృతీయ స్థానం సాధించారని పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలుగా వచ్చిన విద్యార్థులతో పాటు పిఇటి డెక్క లక్ష్మీనారాయణలను కరస్పాండెంట్ యాకాంతంగౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్ పాల్గొన్నారు.

## బాల్యమిత్రుల సమ్మేళన జ్ఞాపికల పంపిణి

*కేసముద్రం, అక్టోబర్ 8, ప్రభాతవార్త*




కేసముద్రం హైస్కూల్‌లో 1997-98 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సి విద్యనభ్యసించిన బాల్యమిత్రుల బృందానికి స్థానిక సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్యగౌడ్ జ్ఞాపికలను అందజేసారు. ఈమేరకు మంగళవారం కేసముద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పంపిణి చేపట్టారు. నాలుగు మాసాల క్రితం ఈ బ్యాచ్‌కి చెందిన మిత్రులు తాము చదువుకున్న పాఠశాల వేదికగా అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఆ సందర్భంగా మిత్రులందరూ కలిసి దిగిన ఫోటోలకు తన స్వంత ఖర్చుతో ప్రింట్లు వేయించి ఫ్రేమ్స్ కట్టించిన వాటిని 131 మందికి సమ్మిగౌడ్ పంపిణి చేసారు. ప్రతి మిత్రుడి ఇంటిలో ఈ ఫోటో చిన్ననాటి జ్ఞాపకంగా మిగిలిపోతుందని, ఈ అవకాశం తనకు కల్పించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సమ్మయ్యగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లాస్‌మేట్స్ కమిటీ ప్రతినిధులు శాగంటి రాములు, వెంకట్ కన్నా, గొట్టం లక్ష్మణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మహిళలపై అత్యాచారాలను అరికట్టాలి

*కేసముద్రం, అక్టోబర్ 8, ప్రభాతవార్త*



దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యాకాండలను అరికట్టాలని ఐద్వా జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల డిమాండ్ చేసారు. కేసముద్రంలోని హరిహర గార్డెన్స్‌లో మంగళవారం జరిగిన ఐద్వా మండల మహాసభలో ప్రమీల పాల్గొని మాట్లాడారు. మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి 11 సంవత్సరాలు కావుస్తున్నా మోడీ మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. అనంతరం ఐద్వా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా పొన్నాల జ్యోతి, అల్లుగొండ సావిత్రలను, కమిటీ సభ్యులుగా మేకల నాగమణి, మేకల లక్ష్మి, చిక్కుడు కవిత, జాన్పాటిజ్యోతి, మేకల సాలమ్మ, కవితలను ఏకగ్రీవంగా ఎన్నిక చేసారు. మహాసభ ఆరంభానికి ముందు సావిత్ర ఐద్వా జెండాను ఎగురవేసారు.

## అంతర్జాతీయ కబడ్డీకి అర్వనపల్లి యువకుడు

*కేసముద్రం, అక్టోబర్ 8, ప్రభాతవార్త*

మండలంలోని అర్వనపల్లి గ్రావానికి చెందిన షేక్ షాహిద్ అనే యువకుడు అంతర్జాతీయ కబడ్డి క్రీడలకు ఎంపికయ్యాడు. గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ జానీ కుమారుడైన షాహిద్ ఇటీవల న్యూఢిల్లీలోని రాజీవ్‌గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఓపెన్ నేషనల్ కబడ్డీ క్రీడల్లో తన ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకం సాది ,ంచాడు. దీంతో షాహిద్ అం తర్జాతీయ కబడ్డీ క్రీడలకు ఎంపికై నట్లు కోచ్ గంధసిరి యాకాంబ్రం తెలిపారు. వచ్చే నెలలో జరగనున్న ఏసియన్ కబడ్డి క్రీడా పోటీల్లో భారతదేశం జట్టు నుండి షాహిద్ ప్రాతినిద్యం వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగారు పతక విజేత షాహిద్ మాట్లాడుతూ అంతర్జాతీయ కబడ్డీ క్రీడకు ఎంపిక కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పిస్తే తన ప్రతిభను మరింత ప్రదర్శించి భారతదేశానికి పేరు తెస్తానని అన్నారు.







## అప్పరాజుపల్లిలో ఉచిత నేత్ర వైద్యశిబిరం


*గూడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త*



మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో గోర్‌సేన ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. శ్రీసత్య లయన్స్, శ్రీచక్ర ఆసుపత్రుల నుండి విచ్చేసిన వైద్యులు ఈ శిబిరంలో గ్రామస్తులకు నేత్రం పరీక్షలతో పాటు ఇతర ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకున్న వారికి న్యూట్రేషన్ కిట్స్ అందజేసారు. అవసరమైన మందులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో గోర్‌సేన జిల్లా అధ్యకక్షుడు బానోతు సురేష్‌నాయక్, లావుడ్యా సాగర్, అజ్మీర నవీన్, ఇస్లావత్ వీరన్న, భరత్, వెంకన్న, శ్రీసత్య, శ్రీచక్ర ఆసుపత్రుల మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, వైద్యులు, స్థానిక ఎఎన్ఎంలు, గ్రామపంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మిరూపంలో దర్శనమిచ్చిన దుర్గామాత

*గూడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త*



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు మంగళవారం మహాలక్ష్మి రూపంలో భక్తులు దుర్గామాతకు పూజలు నిర్వహించారు. మహాలక్ష్మిగా అమ్మవారిని అలంకరించి కుంకుమార్చనలు చేసారు. స్థానిక సనాతన శివాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలతో పాటు చండీయాగం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా పొనుగోడులో, గూడూరులోని ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన మండపం వద్ద అమ్మవారిని లక్ష్మీదేవిగా అలంకరించి పూజలు జరిపారు.

## మండల కార్యాలయంలో బతుకమ్మ వేడుక

*గూడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త*

గూడూరు మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణం మంగళవారం బతుకమ్మ వేడుకకు వేదికగా మారింది. కార్యాలయంలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులతో పాటు పంచాయతి కార్యదర్శులు ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేసారు. తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మలను మధ్యలో పెట్టి డిజె ద్వారా ప్లే చేసిన బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణలు కూడా పాల్గొని బతుకమ్మ నృత్యాలు చేసారు.

## పిఆర్టీయుటిఎస్ రాష్ట్ర కమిటిలో నలుగురికి చోటు

*గూడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త*

పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర కమిటిలో గూడూరు మండలానికి చెందిన నలుగురు ఉపాధ్యాయులకు చోటు దక్కింది. రెండు రోజులుగా నిర్వహిస్తున్న సంఘం 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో రాష్ట్రశాఖ ఎన్నికలు నిర్వహించినట్లు ఆ సంఘం మండలశాఖ ప్రతినిధులు తెలిపారు. ఈ ఎన్నికలో గూడూరు మండలం నుండి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా రాసమల్ల భిక్షపతి (అయోధ్యాపురం), రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చింత బాలయ్య (దామరవంచ), పొనక విజయ్‌కుమార్ (గోవిందాపురం), నమ్మాళ్వార్ (తీగలవేణి) లను నియమించినట్లు తెలిపారు.

# శుద్ధమైన నీటిని ప్రతి ఇంటికి అందేలా చూడాలి..

## సెంట్రల్ లాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## గాంధీనగర్ మిషన్ భగీరథ ప్లాంట్ పరిశీలన

**గణపురం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

శుద్ధమైన నీటిని ప్రతి ఇంటికి అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం మండలంలోని గాంధీ నగర్ నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ప్రతి రోజు జరుగుతున్న నీటి సరఫరా, మంచినీటి పరీక్షల నిర్వహణ, నీటి శుద్ధి ప్రక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సురక్షిత, శుభ్రమైన నీటిని అందించేందుకు ఈ కేంద్రం నుండి ప్రతి రోజు 30 ఎం.ఎల్.డి నీటిని గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, భూపాలపల్లి మంలాల్లో 196 ఆవాసాలకు శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గొల్లబుద్దారం శుద్ధి కేంద్రం నుండి ప్రతి రోజు 9 ఎం.ఎల్.డి నీటిని మల్హర్, భూపాలపల్లి మండలాల్లోని 23 ఆవాసాలకు సురక్షిత శుద్ధి చేసిన మంచినీటి సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించడం ప్రధాన బాధ్యతని, ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రిజర్వాయర్ల నుండి తీసుకున్న నీటిని నీటి శుద్ధి కేంద్రాల్లో శుభ్రపరిచి, అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా మంచినీటి సరఫరాలో ఇబ్బందులు వస్తే ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయాలని అన్నారు. సెంట్రల్ లాబ్ ఏర్పాటు ద్వారా జిల్లా పరిధిలోని అన్ని నీటి శుద్ధి కేంద్రాల పరీక్షలు నిర్వహణకు సెంట్రల్ లాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలని ఆదేశించారు. ప్రతి రోజు క్రమం తప్పక మంచినీటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షలు నిర్వహణ వివరాలు రిజిష్టర్లలో నమోదులు పరిశీలించారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా చేపడుతున్న రహదారుల నిర్మాణాల్లో మంచినీటి పైపు లైన్లు దెబ్బతింటున్నాయని ఆయా శాఖల అధికారులు రహదారుల నిర్మాణం చేపట్టే సమాచారాన్ని మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులకు ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు రహదారుల నిర్మాణాల ప్రతిపాదనలు రూపకల్పనలో మిషన్ భగీరథ వ్యయాన్ని చేర్చాలని సూచించారు. మంచినీటి సరఫరాకు అవసరమయ్యే నిధులు కొరకు ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి వివిధ అంశాలను పర్యవేక్షించి, సమర్థవంతమైన నిర్వహణ అలాగే నీటి నాణ్యతకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మిషన్ భగీరథ ఈఈ మాణిక్యాలరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ నళిని, డిఈ సంధ్యారాణి, ఏఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.





# శాసనమండలి ఎన్నికకు ఓటరు నమోదు చేసుకోవాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి:**

పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికకు ఓటరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయులు శాసనమండలి ఎన్నిక సందర్భంగా ఓటర్లు నమోదుకు ఎన్నికల సంగం నోటిఫికెషన్ జారీ చేసినందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. 1.11.2021 కంటే ముందు డిగ్రీ, ఏదేని తత్సమాన అర్హతలు కలిగిన పట్టభద్రుల, 2018 ఇప్పటి వరకు మూడు సంవత్సరాలు సేవా కాలం కలిగిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ శాసన మండలి ఓటు హక్కుకు అర్హులని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో ఓటరు నమోదు ఫారాలు ఉచితంగా అందచేయనున్నట్లు తెలిపారు. పూరించిన దరఖాస్తులు తహసీల్దార్ లేదా ఎంపిడీఓ కార్యాలయాల్లో అందచేయాలని సూచించారు. నవంబర్ 6వ తేది వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉన్నదని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని ఆయన పేర్కొన్నారు. పట్టభద్రులు ఫారం 18, ఉపాధ్యాయులు ఫారం 19 ద్వారా నమోదు చేసుకోవాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# నిబంధనల మేరకు ఎమ్మెల్సీ ఓటరు జాబితా రూపకల్పన



## రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

**మహబూబాబాద్,అక్టోబర్8,ప్రభాతవార్త:**

నిబంధనల మేరకు ఎమ్మెల్సీ ఓటరు జాబితా రూపకల్పన చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయా జిల్లాల కలెక్టర్‌లకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 6లోపు గ్రాడ్యుయెట్, టీచర్స్ స్థానాల ఎమ్మెల్సీ ఓటు నమోదు గడువు ఉందని ఎమ్మెల్సీ ఓటరు ధరఖాస్తు గడువుపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. అర్హులైన ప్రతి ఉపాధ్యాయుడు, పట్టభద్రులు మరోసారి కొత్తగా తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. డిసెంబర్ 9లోపు డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న టీచర్స్, గ్రాడ్యుయెట్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల నిర్వహణ కోసం ఓటరుజాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం పక్కగా చేపట్టాలని ఆదేశించారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం 2025మార్చి 29న ఖాళీ కానున్నందున వీటి భర్తీ కోసం ఓటరు జాబితా పక్కగా చేపట్టాలని కలెక్టర్‌లను సీఈవో ఆదేశించారు. ఓటరు నమోదుపై అక్టోబర్ 16, అక్టోబర్ 25న వార్త పత్రికలలో నోటీసు జారి చేయాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు జాబితా రూపొందించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పాటించాల్సిన నియమాలపై కలెక్టర్‌లకు శిక్షణ అందించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, కలెక్టరేట్ ఎవో పవన్‌కుమార్, అన్ని మండలాల తహశీల్దార్లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# మెగా జాబ్‌మేళా సక్సెస్

## 2500 నిరుద్యోగుల హాజరు

## జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

**మహబూబాబాద్,అక్టోబర్8,ప్రభాతవార్త:**

జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ట్రెడ్జ ఐటి గ్రూమింగ్ ఎక్స్‌లెన్స్ వారి సహకారంతో స్థానిక ఎబి ఫంక్షన్ హాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళా విజయవంతంగా జరిగిందని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. జాబ్‌మేళాకు ముందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్న యువత పెద్దసంఖ్యల తరలిరాగా 45కు పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్‌ఆర్‌లు వచ్చిన యువతకు వారివారి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించిన అనంతరం తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ యువత తలచుకుంటే సాదించలేనిదంటూ ఏది లేదని అన్నారు. యువత ఖాళీగా ఉండకుండా తన విద్యార్హతకు సంబందించిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చుడం ద్వారా యువత అనుకున్న



లక్ష్యాన్ని సాదించవచ్చున్నారు. ప్రపంచంలో ఎంతోమంది మేధావులు, వ్యాపారస్థులు ముందుగా తమకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లిన వారే అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. అనంతరం ఉద్యోగాలు సాదించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పి చెన్నయ్య, పట్టణ డిఎస్పి తిరుపతిరావు, ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్, హెచ్.ఆర్, వివిధ కంపెనీల సమన్వయ కర్త చందర్, కృష్ణ, నిరుద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.


విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం,
ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్,ఖాజీపేట, దామెర,
ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# డీఎస్సీలో రికార్డు సృష్టించిన ఉప్పరపల్లి యువకులు

**-ఏకంగా 8మంది ఉపాధ్యాయుల ఎంపిక**

**-పట్టుదల,శ్రమకు లభించిన ఫలితం**










*చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త*

పాఠశాల స్థాయిలోనే ఆ గ్రామ విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటుకొని ప్రశంసలు అందుకుంటున్న వేళ ఏకంగా తామేమి తక్కువ కాదన్నట్లుగా ప్రతిభ కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఏకంగా డీఎస్సీ లో రికార్డు స్థాయిలో ఉపాధ్యాయ కొలువులు సాధించి ఆదర్శంగా నిలిచిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నెలకొంది. విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో గ్రామానికి చెందిన 8మంది నిరుద్యోగులు ఏకంగా ఉపాధ్యాయ కొలువులు సాధించడం ఎంతో గర్వకారణమని గ్రామస్తులు పేర్కొంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా గ్రామానికి చెందిన మేరుగు పూలమ్మ- బాబుగౌడ్ దంపతుల కుమారుడు మేరు హరిగౌడ్ ఎస్జీటిగా మహబూబాబాద్ జిల్లాలో ఉపాధ్యాయుడిగా ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అలాగే కోన్‌రెడ్డి రుద్రమాదేవి-మహేందర్‌రెడ్డి దంపతులకు ఇద్దరు అమ్మాయిలు కాగా అందులో పెద్ద కూతురు కోన్‌రెడ్డి సమత డీఎస్సీ లో ఉపాధ్యాయురాలిగా ఎంపికైందని వారు తెలిపారు. అలాగే అనగారిన కుటుంబంలో బొమ్మెర కొమురమ్మ- కొమ్మాలు దంపతుల కుమారుడు బొమ్మెర సతీష్ పట్టుదలతో ప్రాథమిక దశ నుండే చదువుల్లో రాణిస్తూ యూనివర్సిటీ స్థాయిలో ఎన్నో పట్టాలు అందుకున్నారు. చివరికి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కాగా పల్లకొండ భాగ్య- రవీందర్ దంపతుల పేద కుటుంబంలో జన్మించిన పల్లకొండ శిల్ప సైతం ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడంతో కుటుంబంలో సంతోషం వెల్లివిరిసింది. కాగా వివాహం జరిగి సంతానమైనప్పటికి అది చదువులకు ఏమాత్రం అడ్డుకాదని మరోసారి గృహిణి శృతి నిరూపించింది. భర్త వేణు సహకారం ప్రోత్సాహంతో ఉపాధ్యాయురాలి కొలువు సాధించడం ఎంతో గర్వంగా ఉందని వారు పేర్కొన్నారు. అలాగే మట్టిలో మాణిక్యం లాగా ఎదిగిన మరో నిరుపేద పులుచేరు బిక్షవతి-భారతమ్మ దంపతుల కుమారుడు పులుచేరు మహేష్ డీఎస్సీ లో ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబం హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా సంగెం జ్యోతి-కుమారస్వామి దంపతుల కుమారుడు సంగెం సాత్విక్, మరో యువతి బోడ దివ్యలు ఉపాధ్యాయ కొలువులు సాధించారు. అలాగే ఒక్క హరి అనే యువకుడు తప్పా వరంగల్ జిల్లాలోనే ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. కాగా గ్రామానికి చెందిన 8మంది యువతీ యువకులు ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని వీరిని నేటి యువకులు, విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని గ్రామ పేరును రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిలబెట్టాలని తాము కోరుతున్నామన్నారు.

## పూర్వ విద్యార్థులచే ఆర్థిక సహాయం

*చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త*



చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు మిత్రురాలి కుటుంబానికి అండగా నిలిచారు.గ్రామానికి చెందిన బొజ్జ పద్మ భర్త అంద్రు నర్సింహా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ మేరకు భర్త మృతి చెందడంతో తనతో చిన్ననాడు చదువుకున్న స్నేహితులు ఆమెకు అండగా నిలిచారు.చెన్నారావుపేట ప్రభుత్వ పాఠశాలలో 1994-1995 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు చేయి చేయి కలిపారు.మిత్రురాలు పద్మ కుటుంబాన్ని పరామర్శించి రూ.25వేల ఆర్థిక సహాయంను మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ప్రభుత్వ పాఠశాల 1994-1995 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ముల్కనూరు పిహెచ్‌సిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

*గార్ల, అక్టోబర్8 ప్రభాతవార్త:*



మండల పరిధి ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని యువజన యూత్ అద్యక్షులు ఐతనబోయిన నాగరాజు డిమాండ్ చేశారు. యువజన కమిటి ఆద్వర్యంలో మంగళవారం ముల్కనూరు పిహెచ్‌సిని సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆసుపత్రి వెనుకభాగంలో పిచ్చిమొక్కలు పెరిగి దోమలు స్వైరవిహారం చేస్తుండటంతో రోగులు అవస్థలు పడుతున్నారన్నారు. వేలరూపాయలు ఖర్చుపెట్టి నిర్మాంచిన ఆయూష్ విబాగం షెడ్, మరుగుదొడ్లు శిధిలావస్థకు చేరుకున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. డ్రైడే నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నా ఆసుపత్రి పరిసరాలే పరిశుభ్రంగా లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలతో పక్కనే ఉన్న ఆంజనేయస్వామి ఆలయసందర్శనకు భక్తులు రావడానికి ఇబ్బందులు పడుతు రాలేకపోతున్నారని పెర్కోన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు తక్షణమే స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. అనంతరం ఆసుపత్రి తనిఖీకి వచ్చిన జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్‌కు కమిటి ఆద్వర్యంలో వినతి పత్రం అందించి కోరారు. ఈకార్యక్రమంలో సభ్యులు సుధాకర్, రమేష్, సిహెచ్‌రాజు, సాయి, సురేష్, అఖిల్, ఉమేష్, రాజు, భాస్కర్, తదితరులున్నారు.

## లా పరీక్షలు వాయిదా

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 8 ప్రభాతవార్త :*

ఈనెల 16వ తేదీనుంచి ప్రారంభం కావాల్సిన కేయూ ఎల్ఎల్‌బి (3ఇయర్స్) రెండవ సెమిస్టర్ ఎల్ఎల్‌బి (5ఇయర్స్) రెండవ, ఆరవ సెమిస్టర్, ఎల్ఎల్ఎం రెండవ సెమిస్టర్ పరీక్షలు టీజీపీఎస్‌సి గ్రూప్ 1 పరీక్షల నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్లు, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా.బి.నాగరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈపరీక్షలు ఎప్పుడు నిర్వహించేది తరువాత వెల్లడిస్తామని ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామాల్లో బతుకమ్మ,దసరా పండుగ ఏర్పాట్లను చేయాలి

**అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి**

*పరకాల,ప్రభాతవార్త:*

రాబోయే సద్దుల బతుకమ్మ,ధసరా ఉత్సవాలకు గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మండల అధికారులను ఆదేశించారు.బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై మంగళవారం అన్ని మండలాల తహశీల్దార్,ఎంపిడిఓ,ఎంపివోలతో పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహంచారు.గ్రామాల్లో ప్రసుత్తం ప్రజా ప్రతినిదులు లేనందును అధికారులు పూర్తి భాద్యతలు తీసుకొని గ్రామాల్లో అన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రతీ గ్రామంలో మహిళలు బతుకమ్మ ఆడుకనే స్థలంలో పారిశుద్యం లైటింగ్ ఏర్పాటు చేయాలని గ్రామాల్లో వీదులన్నీ క్లీన్ చేసి వీది దీపాలు కూడా ఏర్పాటు చేయాలన్నారు.ప్రజలకు ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో ఆయా మండలాల ఎమ్మార్వోలు, ఎంపిడివోలు,ఎంపివోలు పాల్గొన్నారు.



## హర్యానాలో హ్యాట్రిక్ కొట్టిన బీజేపి

**పరకాలలో బీజేపి శ్రేణుల సంబురాలు**

*పరకాల,ప్రభాతవార్త:*

హర్యానా రాష్ట్రంలో మూడోసారి బీజేపి ప్రభుత్వం రావడంతో పరకాల పట్టణంలో బీజేపి పట్టణ అద్యక్షులు మార్త బిక్షపతి ఆద్వర్యంలో బస్టాండ్ కూడలిలో ఘనంగా సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పి కాళీ ప్రసాద్‌రావు పాల్గొటమాట్లాడుతూ దేశంలోనే మూడోసారి ప్రధానమంత్రి అయిన నరేంద్రమోడీ దేశ అర్థిక వ్యవస్థను దేశ పేరుప్రతిష్టలను ప్రపంచ పటంపై భారతజాతి గౌరవాన్ని నిలబెట్టారని,ఆయన చేస్తున్న అభివృద్ధికి హర్యానా ప్రజలు పట్టం కట్టారని అన్నారు.ప్రత్యేకంగా హర్యానా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు,ఓబిసి జిల్లా అద్యక్షులు బెజ్జంకి పూర్ణాచారి,జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్‌లాల్ బీజేపి నాయకులు పాల్గొన్నారు.

## దంపతులిద్దరూ.... ఉపాధ్యాయ కొలువలు సాధించెన్

*చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త*



ఏడడుగులు, మూడుముళ్ల బంధంతో ఒక్కటైన ఆ దంపతులు మొక్కబోని దీక్ష పట్టుదలతో ఏకంగా ఇరువురు ఉపాధ్యాయ కొలువులు సాధించి ఆదర్శంగా నిలిచిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన రాయరాకుల రోజా రంజిత్ దంపతులు మంగళవారం విడుదల చేసిన డీఎస్సీ ఉద్యోగాల భర్తీ తుది జాబితా ఉద్యోగం సాధించారు. రంజిత్ గతంలో ప్రైవేటు విద్యాసంస్థలు ఉపాధ్యాయుడిగా పనిచేసేవాడు. గతంలో నిర్వహించిన గురుకుల ఉద్యోగాల్లో చివరి దశ వరకు వెళ్లాడు. కాగా వారి అక్క బావల ప్రోత్సహంతో డీఎస్సీ నోటిఫికేషన్ పడిన నాటి నుండి పట్టువదలని విక్రమార్కుడిలా దంపతులిద్దరూ డీఎస్సీకి ప్రిపేర్ అయ్యారు. ఈ మేరకు రంజిత్ వరంగల్ జిల్లాలో ఎస్‌ఏ తెలుగులో 14వ ర్యాంకు, లాంగ్వేజ్ పండిట్- తెలుగులో 9వ ర్యాంకు సాధించగా అతని భార్య సోషల్‌లో 70వ ర్యాంకు పొందారు. రంజిత్ రెండింటిలో అర్హత సాధించగా ఎస్‌ఏ తెలుగులో ఉద్యోగం సాధించగా, అతడి భార్య రోజా ఎస్‌ఏ-సోషల్ మహబూబాబాద్ జిల్లాలో ఉద్యోగం సాధించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు వారిద్దరిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షలో ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందని తెలిపారు.

## ఛలో కలెక్టరేట్ ముట్టడి : ఎమ్మార్పీఎస్

*భీమదేవరపల్లి, అక్టోబర్ 08, ప్రభాతవార్త :*



ఛలో కలెక్టర్ ముట్టడి నినాదంతో ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున ఎమ్మార్పిఎస్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియమాకాల్లో ఎస్సీ వర్గీకరణ లేకుండా నియామకాలు చేపట్టడం మాదిగ ఉపకులాలను మోసం చేయడమే అని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలను ఎమ్మార్పిఎస్ కార్యకర్తలతో పాటు అనుబంధ సంఘాల పెద్ద ఎత్తున పాల్గొని ముట్టడి చేపట్టాలని మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పిలుపును ఇచ్చామని అన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కనెక్షన్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మాదిగలను అణిచివేయడానికి కుట్రలు జరుపుతున్నారని కుట్రలను తిప్పి కొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల బిక్షపతి, హనుమకొండ జిల్లా ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు బండారి సురేందర్, హుస్నాబాద్ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నక్క సునీల్, సదానందం, ప్రభుదాస్, కోటి పచ్చునూరి కరుణాకర్, జయరాజ్, కమలాకర్, జయకర్ కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కృషి పట్టుదలతో ఒకేసారి రెండు ఉపాధ్యాయ పోస్టులకు అర్హత సాధించిన గార్ల మండలవాసి

*గార్ల, అక్టోబర్8 ప్రభాతవార్త:*



కృషి ఉంటే మనుషులు రుషులు అవుతారు మహాపురుషులువుతారు.. అనేనానుడిని మండల వాసి ఒకేసారి రెండు ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికై రుజువు చేసిచూపారు. మండల పరిధి కొత్తపోచారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన రేషన్ డీలర్ అద్యక్షులు భూక్య పాపాలాల్ లక్ష్మి దంపతుల కుమారుడు భూక్య పవన్‌కళ్యాణ్ గతంలో జరిగిన ఓటమిలను స్పూర్తిగా తీసుకొని పక్క ప్రణాళిక, పట్టుదలతో చదివి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటివల నిర్వహించిన డిఎస్సి పరీక్షలలో మొదటి ప్రయత్నంలోనే అత్యుత్తమ మార్కులు సాధించి స్కూల్‌అసిస్టెంట్ సోషల్ విభ్యాగంలో జిల్లా38 ర్యాంకు, కేటగిరిలో 4వ ర్యాంకు పొందడం, ఎస్‌జిటిలో జిల్లా 271ర్యాంకు, కేటగిరిలో 31వర్యాంకు సాధించి ఏకదాటిగా ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ రెండు ఉపాద్యాయ పోస్టులకు అర్హత సాధించడం విశేషం. దీంతో కొత్తపోచారం గ్రామంలో, కుటుంబంలో దసరా పండుగతో పాటు ఉద్యోగాల పండుగ వాతావరణం నెలకొంది. కొత్తపోచారం ప్రభత్వు ఉన్నత పాఠశాలలో 7వతరగతి వరకు, మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయంలో 10వ తరగతి వరకు చదివి 8.3జీపిఏ సాధించాడు. అక్కడి నుండి ఖమ్మంలోని ఓ ప్రవేటు కళాశాలో ఇంటర్ 1గ్రేడ్‌లో పాస్‌అయి, డిగ్రీ, బిఈడి పూర్తి చేశాడు. గతంలో ఎస్‌ఎస్‌సి జిడి రిక్వైర్‌మెంట్ ద్వారాశసస్త్రసీమబల్(ఎస్‌ఎస్‌బి)లో ఎంపికావడం జరిగింది, కాని స్వరాష్ట్రంలో ఉండి సేవచేయాలని సేవాదృక్పదంతో వచ్చిన ఉద్యోగాన్ని తిరస్కరించి, 2018లో పోలీస్ ఉద్యోగాలకు సన్నద్దమై 0.1సెకన్‌తో 100మీ. అర్హత సాధించలేకపోయారు. నిరుత్సాహం చెందక 2022లో మళ్ళి సన్నద్దమై మరళ 1సెకన్, జీఓ46 ద్వారా అన్యాయానికి గురై ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులు దక్కకుండా తప్పిపోయాయని పవన్ అవేధన వ్యక్తం చేశాడు. నిరుత్సాహం చెందక పట్టుబట్టి చదివడం ఎంపికకావడం ఎంతో గర్వంగా ఉందని, అంతేకాకుండా ఇటివల ప్రకటించిన హస్టల్ వెల్ఫేర్ జనరల్ కేటగిరి లీస్ట్‌లో రాష్ట్రస్థాయి 1149ర్యాంకు సాధించానని, భద్రాద్రి జోన్‌లో 153ర్యాంకుతో హస్టల్ వెల్ఫేర్ అధికారి ఉద్యోగానికి ఎంపిక కావచ్చని ఆశాభావం వ్యక్తం చేశాడు. బుధవారం హైదరాబాద్‌లోని ఎల్బి స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకోనున్నట్లు, ఏకదాటిగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడమంటే ఎంతో గర్వంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఉత్సవాల కోసం విస్తృతంగా ఏర్పాట్లు.

*భూపాలపల్లి, అక్టోబర్08, ప్రభాతవార్త*



బతుకమ్మ, దసరా ఉత్సవాలను భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో ఘనంగా నిర్వహించుటకు విస్తృత ఏర్పాట్లు చేయటం జరిగిందని చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, కమీషనర్ టి రాజేశ్వర్ తెలిపారు. మంగళవారం బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో బతుకమ్మ , దసరా ఉత్సవాలను పురస్కరించుకొని చేపట్టిన పలు ఏర్పాట్లను పరిశీలన చేశారు. బతుకమ్మ పండుగ రోజున స్టేడియంలో పూర్తి స్థాయిలో లైటింగ్, ఇతర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా దసరా పండుగ రోజు రావణసుర వధ కార్యక్రమం సందర్భంగా సింగరేణి సహకారంతో పలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌లు ఉడుత సరోజన, మౌనిక శ్రీనివాస్, దాట్ల శ్రీనివాస్, మురళీధర్, చల్లా రేణుక, ముంజాల రవీందర్, హారిక శ్రీనివాస్, మమత కమలాకర్, ఇంజనీర్ మానస తదితరులు పాల్గోన్నారు.

## కేటికే 5వ గని ఆవరణలో మహాఅన్నదానం

*భూపాలపల్లి, అక్టోబర్08, ప్రభాతవార్త*

శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. గని ఆవరణలో గల విజయదుర్గామాత ఆలయంలో గని మేనేజర్ జాకీర్‌హుస్సేన్, వెల్ఫేర్ అఫీసర్ సందీప్‌కుమార్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, ఐఎన్‌టియుసి ఫిట్ సెక్రటరీ గట్టురాజు, ఆలయ కమిటీ చైర్మన్ బుద్దారపు రాయమల్లు, కమిటీ మెంబర్‌లు స్వామి, బీమేష్, సాగర్, పర్సరాజయ్య, వినయ్‌కుమార్, ఏఐటియుసి నాయకులు ఆసీఫ్‌పాష తదితరులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గని ఆవరణలో జరిగిన అన్నదానంకు వేలాది మంది కార్మిక కుటుంబాలు, కార్మికేతరులు హాజరయ్యారు.

# దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో మహాలక్ష్మి అలంకారంలో ఉన్న అమ్మవారికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పర్ణశాలకు వచ్చిన యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భార్గవాచార్యులు, నర్సింహాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**-దుమ్ముగూడెంలో..:** దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలు అంగరంగవైభవంగా



జరుగుతున్నాయి. మంగళవారం అమ్మవారి శ్రీమహాలక్ష్మిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

**-సీతారాంపురంలో :** సీతారాంపురం గ్రామంలో దసరా నవరాత్రుల సందర్భంగా మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు రాఘవశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



## రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ఆధ్వర్యంలో వితరణ

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వ్యవస్థాపకుడు డా.డీ.ఎన్.కుమార్ తన కుమారుడు రాహుల్ జన్మదినంను పురస్కరించుకుని మారుమూల గిరిజన గ్రామమైన రామచంద్రాపురంలో 34 కుటుంబాలకు రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం అధ్యాపక బృందం చేతులమీదుగా సుమారు రూ.90వేల విలువ గల నిత్యావసర వస్తువులను,దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ డా.డీ.ఎన్.కుమార్,ప్రతిభ దంపతుల కుమారుడు రాహుల్‌ను దీవించారు. ఈ కార్యక్రమంలో ఎద్యుకేషనల్ డైరెక్టర్ టీ.వీ.పీ.సీ.శాస్త్రి, విద్యాలయం ప్రధానోపాధ్యాయుడు వర్మరాజు, ఉప ప్రధానోపాధ్యాయుడు ఎం.వీ.ఎల్.ఎన్.నరసింహారావు, గుమ్మడి భారతి, ఉపాధ్యాయులు గురజాల రామారావు, బిట్రగుంట క్రాంతికుమార్, షేక్ ఉస్మాన్, కొంగూరి ప్రదీప్, మీసాల మాధురి, ఇనపోల్కళ్ళ శ్రావణి, ఆనంద్, తిరుమలరావు, హరిప్రసాద్, మడకం చందు, అమీనా, మోహన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాల ఎంపికకు విద్యార్థుల నుంచి ధరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం, ప్రభాతవార్త :*



2024 - 2025 విద్యాసంవత్సరంకు గాను బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా భద్రాద్రికొత్త గూడెం జిల్లాకు మాత్రమే చెందిన అర్హులైన 6,7,8,9వ తరగతి గిరిజన విద్యార్థిని, విద్యార్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి ధరఖాస్తులకు విద్యార్థుల యొక్క కులం, నివాసం, ధృవీకరణ, తల్లిదండ్రుల ఆదాయం ( మీ సేవా ద్వారా జారీ అయిన) ధృవీకరణ పత్రాలు జతపరిచి ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం నందు సమర్పించాలని ఆయన అన్నారు. మొత్తం 38 ఖాళీ అయిన సీట్లకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. ప్రవేశాలకు ఎంపిక లాటరీ పద్దతిలో ఈ నెల 22వ తేదీన ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలుపుతూ మరిన్ని వివరాలకు ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం పనివేళల్లో సంప్రదించాలని సూచించారు.

## శ్రీమహాలక్ష్మిదేవిగా కనకదుర్గమ్మవారి దర్శనం

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో సాకేతపురం వర్తకసంఘం ఆధ్వర్యంలో శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి కనకదుర్గమ్మ వారిని ప్రతిష్టించి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలో మంగళవారం అమ్మవారు శ్రీమహాలక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని మండపం వద్ద మహిళలు సామూహిక కుంకుమ పూజా కార్యక్రమలను నిర్వహించారు. సుమారు 50 మంది మహిళలు హాజరయ్యారు. అదేవిధంగా మండపం వద్ద జీ.ఎన్.బీ.జనార్ధన్‌రావు,సూర్యకుమారి దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించగా ... సుమారు 150 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం కొత్తచెరువు రాఘవేంద్ర ప్రసాద్‌చే ప్రవచనం, సాకేతపురి మాతృమండలి వారిచే లలిత, విష్ణు, సహస్రనామ స్తోత్ర పారాయణం, హనుమాన్‌చాలీసా పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వీ.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, వై.వీ.రమణ, కోశాధికారి గోపి, కిషోర్‌బాబు, కమల్‌సాహు, ఎస్.వీరాంజనేయులు, గోవర్ధన్, శ్రీరామ్, ఎస్.శ్రీనివాసరెడ్డి, తాతినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బాలత్రిపురసుందరీదేవిగా అమ్మవారం దర్శనం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్‌లో పాతమార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గమ్మ మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ వారు మంగళవారం భక్తులకు శ్రీబాలత్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. అదేవిధంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి రోజు నిత్యన్నదానం జరపడం విశేషం. కావున మంగళవారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అనేకమంది భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భవాని మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.